Reg. No. 1118. విడిపత్రిక ఒకఅణా.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, FRIDAY, 22-9-1944 No 140

జపాన్‌పై శీఘ్ర విజయసాధనకు భారత స్వాతంత్ర్యం అవసరం

అమెరికన్ పత్రికలలో ఇండియా సమస్యకు ప్రాముఖ్యం

వార్సాలో రష్యన్ సేనలు

ఎస్తోనియాలో సోవియట్ విజృంభణ

భారతదేశాభివృద్ధికి వైజ్ఞానిక సహాయం

కర్తవ్యాపేక్షకతనుగురించి ఆచార్య హిల్లుగారిహితబోధ

లండను, సెప్టెంబరు 20: 'భారతదేశాభివృద్ధికి వైజ్ఞానిక సహాయం'—ఇదీ పార్లమెంటు సభ్యుడున్ను, రాయల్ సొసయిటీ కార్యదర్శియున్ను అయిన-ఆచార్య ఎ. వి. హిల్లుగారు వ్రాసి, నేటి టైమ్స్ పత్రికలో సంపాదకీయ పుటయందు ప్రచురితమైన ఒకానొక వ్యాసంయొక్క ముఖ్య విషయం.

ఆ వ్యాసంయొక్క సారాంశం ఇది: "త్వరలోనే ఈ దేశానికి రావన్న కొంతమంది భారతీయ వైజ్ఞానికుల నిష్క్రమణయాత్ర వల్ల భారతదేశంలో కొత్తగా నెలకొనియున్న అణ్వస్త్ర వైజ్ఞానిక సంస్థలకున్ను, ఇంగ్లాండు సంయుక్త రాజ్యాలలోనూ, తదితరత్రా నూతన్యోపరిపాలనగానే నెలకొనియున్న యాపత్తు వైజ్ఞానిక సంస్థలకున్ను మధ్య అనిదంపూర్వమైన సన్నిహిత సంబంధ బాంధవ్యాలు నెలకొల్పుకొనుటకు తగిన అవకాశాలు లభించవన్నది. ఈ మధ్య కొన్ని సంవత్సరాలుగా భారతదేశం బయటి ప్రపంచంతో సాంస్కృతిక సంబంధాలు బొత్తిగా లేకుండా తెంపివేయబడివున్నది. ఆ సంబంధాలను మళ్లీ యథాపూర్వంగా నెలకొల్పుకొని, వాటిని మునుపటికంటె గొప్పగా పెంచుకొని, పరస్పర సమ్మేళనమున్ను, పరస్పరంగా ఇచ్చి పుచ్చుకోళ్లకున్ను తగిన కట్టుదిట్టాలు చేసుకోవడమే ఆ వస్తున్న పెద్దల మనసారా చేపట్టిన మహాదాశయం. భారతదేశంలో మరేవిధంగా నవ్నా పరమైకాలతత్వం ఉంటేవుండవచ్చుగాని వైజ్ఞానిక వృత్తుల్లో మట్టుకు ఆ పరమైకాతత్వం ఉండరాదు.

వారికి కొరతలు, అవసరాలు

"భారతీయ వైజ్ఞానిక ప్రపంచంలో నాకు కనిపిస్తున్న కొరతలూ, నాకు తోస్తున్న పరమావసరాలూ ఏమిటంటే? భవిష్యద్వైజ్ఞానిక నాయకులు- కానున్న మేటి యువకులకు శాస్త్రానికి విదేశాల్లో పెద్ద పెద్ద చదువులకున్ను, ఉత్తరోత్తర పరిశోధనలకున్ను తగిన సావకాశాలు ప్రస్తుతం పూజ్యంగా వున్నవి. ఈ యుద్ధకాలంలో అట్టి కోరికలతో అటమటించిపోతున్న యువకులసంఖ్య రోజురోజుకూ తెగ పెరిగిపోతున్నది. ఈ కొరతలే, ఈ అవసరాలే వైద్యం, ఇంజనీరింగు, పరిశ్రమలు మొదలైన అనేకఇతరశాఖల్లోనూ సాక్షాత్కరిస్తున్నవి. వీటిని తీర్చడానికి మనము మన శాయశక్తులా సహాయం చేయవలసివున్నది. అయితే, మన సొంత మనుష్యులందరూ యుద్ధంనుంచి తిరిగి వచ్చితమ తమ చదువుసంధ్యలకు మళ్లీ యథాప్రకారంగా దిగే సమయంలో ఈ కొత్త బంధువులకు మనవారితోపాటుగా ఇవ్వడానికి మన విశ్వవిద్యాలయాలలోనూ, ఆస్పత్రులలోనూ, పరిశోధనస్థలాలలోనూ అవసరపుస్థానాలు కొంకడం సుభిక్షకాదు కాబట్టి నా కేమి తోస్తున్నదంటే—ఇదిగో ఇప్పుడు రాబోతున్న ఆ సమయానికి ముందునుంచిగాని, ఇలాగే ముందుముందు ఈ యుద్ధం సాగే కొన్నిసంవత్సరాలవరకూ భారతదేశంనుంచి అప్పుడప్పుడు రాగల యువకబృందాలనుంచిగాని తగిన వారిని జాగ్రత్తగా ఎన్నుకొని ఇక్కడనే అట్టిపెట్టుకొని వారికి తగినశిక్షణ ఇచ్చి పంపడం మంచిదని నాకు తోస్తున్నది.

స్టర్లింగు నిలవలనుంచి ఖర్చు—

"ఇంకొక్కవిషయంకూడా వున్నది. ఇటువంటి పెద్ద పెద్ద చదువుసంధ్యలకు తగిన శక్తిసామర్థ్యాలుండికూడా ఎంతమందో యోగ్యులయిన యువకులు ఖర్చులకు డబ్బులేక వెనుదీస్తూవుండడంకూడా కద్దు. అటువంటి వారికి భారతదేశం ప్రయాణఖర్చులూ, విద్యార్థి వేతనాలూ యిచ్చి పంపడం భావ్యము. స్టర్లింగు నిలవలు మితిమేరా లేకుండా పెరిగిపోయి, మురుగుపట్టిపోతున్నవి. ఆ మహాసముద్రంలో ఇటువంటి డాలరఖర్చులు నిజానికి కాకిరెట్టవతుగా వుంటాయి ఇంతకంటె సద్వ్యయయాత్రం వాటికేమి వుండబోతుందో కూడా ఊహింపకలేకుండా నున్నది."

మాస్కో, సెప్టెంబరు 20: బాల్టిక్ ప్రదేశాలలో చిక్కియున్న హిట్లరు డివిజనుల విచ్ఛిన్నం ప్రారంభమైనది. రష్యనులు ఎస్తోనియా లాట్వియాలందలి జర్మనుదళాలపై భారీప్రమాణపు దాడులు సాగిస్తూ జర్మనులను సముద్ర వైపు నెట్టివేయుచున్నారు. యెల్గావా అను ప్రధాన కూడలి స్థలమును పట్టుకోటానికి జర్మనులు చేస్తున్న భగీరథ ప్రయత్నములను మరికొన్ని సోవియటుబలాలు నిరోధిస్తున్నవి.

సోవియటుటాంకులు కాల్బలాలు త్రోసికుపోకుగా బాల్టిక్ ప్రదేశాలలోని పట్టణాలను గ్రామాలను గెలుస్తున్నవి జర్మన్ ప్రబలనిరోధ స్థానములపై సోవియటు అగ్రసేనలు బాగా దెబ్బతీస్తున్నవి

వార్సా పట్టణం సోవియట్లు వశమగుట జర్మను రహదారుల సంబంధాలకు గొప్ప దెబ్బగా పరిణమించినది. రష్యనులు కడు ఉధృతంతో రీగావైపే విజృంభిస్తున్నారు. వారు ఆరేవు పట్టణానికి అనతిదూరమున నున్నారు రీగాపడిపోయిందంటే బాల్టిక్‌లోని జర్మన్ బలాల విచ్ఛిన్నత పూర్తి అయి సోవియట్లు తూర్పు ప్రస్యామీద పెద్దపెట్టునవిజృంభించటానికి అవకాశం ఏర్పడునని ఊహింపవచ్చును.

వార్సాలో రష్యన్ సేనలు

రష్యనులు పొగతెరను, అడ్డముగా నుంచుకొని వార్సానుద్ద విస్తులానదిని పలుచోట్లలో దాటుటకు ప్రయత్నించిరని జర్మన్ ప్రకటన తెలుపుచున్నది. ఆ ప్రయత్నములను చాలావరకు అన్నిటిని జర్మను సేనలు ప్రతిఘటించెను. అయితే ఒక రష్యన్ దళము మాత్రము ఆసలు వార్సా పట్టణంలోకి ప్రవేశించగల్గెను. జర్మన్ ప్రకటనయే నిజమైతే, వార్సా యుద్ధం ప్రారంభమైనప్పటినుండి ప్రప్రథమముగా రష్యన్ బలాలు వార్సా ప్రవేశించినవని ఎంచవలసియున్నది.

యెల్గావా నైరితి జర్మన్ స్థానాలు అభివృద్ధిపరుచుకొన్నట్లును, బాల్టిక్‌లో యితరచోట్లలో రష్యనులు విజృంభిస్తున్నట్లును జర్మన్ ప్రకటన దెలిపెను.

డోర్పాట్ ఉత్తరాన సోవియటు విజృంభణ

డోర్పాట్ ఉత్తరాన సోవియటు కొత్త దాడి ప్రారంభించినట్లు మార్షల్ స్టాలిన్ ఉత్తరువు దెలుపుచున్నది. రీగా తూర్పుగా సోవియటుబలాలు 100 జనావాసములకు పైగా ఆక్రమించుకొనెను. రీగాకు ఆగ్నేయమున రష్యనుల భారీ ప్రమాణంగా మట్టకులు సాగినూ, నగరముసమీపమున గల రక్షణలపై దెబ్బతీస్తున్నారు.

లెనిన్‌గ్రాడు రంగానమునుండే సోవియటు దళాలు నార్వా పశ్చిమాన దాడిసాగిస్తూ మూడురోజుల పోరాటం ఫలితంగా 60 కిలోమీటర్లు పురోగమించి 300 జనావాసములకు పైగా ఆక్రమించెను.

బుడాపెస్టుపై బాంబులు

హంగరీముఖ్యపట్టణంమీద సోవియటు విమానాలు బాంబులు పడవేసెను. ఉత్తర ట్రాన్సిల్వేనియాలో సాటు మారే అను రైల్వేజంక్షనును కూడా బాంబు వేసెను. శత్రులక్ష్యాలను విశేషమైన వాటిల్లెను.

(రాయిటర్)

సింహళ రాజ్యాంగ సంస్కరణలు

విచారణ సంఘాధ్యక్షునియామకము

లండను, సెప్టెంబరు 20: ఈ సంవత్సరం ఆఖరురోజుల్లో సింహళానికి వెళ్లనున్న సింహళరాజ్యాంగ సంస్కరణల విచారణ సంఘానికి సోల్‌బరీ ప్రభువు అధ్యక్షుడుగా నియమింపబడినాడు.

ఈ సంస్కరణల విషయంలో రాజుగారి ప్రభుత్వంవారు 1943 మే 26 వ తేదీనాడు గావించిన ప్రకటనను ఆదరించి, అనుసరించి, యథావకాశంగా అమలుకు తెచ్చే ఉద్దేశ్యంతో నెలకడి, నెలకడుతున్నట్టి రాజ్యాంగసంస్కరణ విషయకమైన విచారణలనూ సాకల్యంగా పరిశీలించి, వాటిలోని ఔచిత్యానౌచిత్యాలను గురించి తిన్నవభర్జవలతో విపులంగా చర్చలుచేసి, అటుపిమ్మట సదరు ద్వీపభూమిలోని వివిధవర్గాలవారితోనూ-ఇందుకు సంబంధించిన మైనారిటీవర్గాలవారితోనూ—మాయాయార్మాలేకుండా మనసులు విప్పి సంప్రతించి, తదనంతరం ఏతత్ల క్ష్యసిద్ధికి అవసరమైన యాపత్తుమార్గాలను గురించి రాజుగారి ప్రభుత్వానికి తమ సలహాలు సమర్పించుట ఈ విచారణసంఘం వారికి నిర్దిష్టమైన విధి.

ఈ సంఘంలో పార్లమెంటున్న, సభ్యుల పేర్లు త్వరలోనే వెల్లడిచేయబడతాయి.

సోల్‌బరీ ప్రభువుఇదివరలో కొన్నాళ్ళు విద్యాసంఘానికిఅధ్యక్షులుగా పనిచేశారు.

"భారతసైనికులు ఉత్సాహంతో పోరాడజాలకున్నారని ఇండియాలోని అమెరికన్ సేనలఅసంతృప్తి"

వాషింగ్టన్, సెప్టెంబరు 19: "భారతీయస్వాతంత్ర్యం, జపాన్ పైత్వరితగతి విజయాన్ని సాధించడానికీ, శాశ్వత ప్రపంచ శాంతిస్థాపనకు, అత్యావశ్యకం" అంటూ నేటి 'వాషింగ్టన్ పోస్టు' పత్రికలో ఒక అరపేజీ ప్రకటన వెలువడింది. ఇందుకవసరమైన డబ్బును అమెరికాలోని కొద్దిమంది భారతజాతీయవాదులు చెల్లించుకున్నారు.

ఇండియాలో అమెరికా అధ్యక్షుని ప్రతినిధి విలియం ఫిలిప్స్, జనరలిస్సిమో, చాంగ్ కైషేక్, సెనెటర్ చాండ్లర్, ప్రతినిధి కాల్విన్ జాన్సన్ గార్ల అభిప్రాయాలీ ప్రకటనలో పై అంశాల బలపరుస్తూ ప్రకటింపబడినవి.

ఈ ప్రకటన అమెరికా ప్రజా బాహుళ్యానికి ఉద్దేశింపబడింది. "మీరు మాదరే 40 కోట్ల భారతీయులు స్వేచ్ఛా, స్వాతంత్ర్యములతో విశ్వసిస్తున్నారు" అంటూ ఈ ప్రకటన ముగింపు చేసినారు.

"నేటి భారతసైన్యం కేవలం ధనాపేక్షపరులతో కూడినది. పరిస్థితులపై, ముఖ్యంగా భారత సైనికాధికారుల తక్షణ నైతిక బలసంపత్తిని గురించి జనరల్ స్టిల్‌వెల్ ఆందోళనను వెలిబుచ్చెను" అని ఫిలిప్స్‌గారు తెల్పినవిషయం ఈ ప్రకటనలోని అంశములలో ఒకటి. రాయిటర్.

(2 పేజీ చూడుడు)

అక్టోబరు 17

యుద్ధంముగింపుతేది

ఈజిప్టు జ్యోషి జోస్యం

కైరో, సెప్టెంబరు 20: ఈ జిప్టులోని ప్రఖ్యాత జ్యోతిష్కుడు షేక్ హఫాన్, ఎల్. కసిగారు అక్టోబరు 17 వ తేదీ నాటికి యుద్ధం ముగియుననియు, మిత్రరాజ్యాలకు విజయం కలుగుననియు జోస్యం చెప్పుచున్నారు.

నాన్సీవద్ద వెద్దటాంకుయుద్ధం

రైన్ తీరరక్షణకు నాజీల విశ్వప్రయత్నం

లండన్, సెప్టెంబరు 20: నాన్సీకి 16 మైళ్ల ఈశాన్యంగా వున్న షరోశాలీన్స్ మోసెల్ అనే పట్టణమధ్య పెద్దటాంకుయుద్ధం జరుగుచున్నదని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు. మోసెల్‌కు షాలీన్సుకు ఆగ్నేయంగా 5 మైళ్లలో వున్నది. 43 జర్మనుటాంకులు ఇప్పటివరకు ధ్వంసమైనట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం షరోశాలీన్స్ పట్టణవీధులలోనే తీవ్రయుద్ధం సాగుచున్నది. మోసెల్, షాలీన్సుపట్టణాలు రెండూ పోస్టెడ్ పర్వతాల ప్రాంతాలలోవున్నవి. మోసెల్ మిత్రవశమైంది.

మిత్రసేనలు సీజ్ ఫ్రీడ్ శ్రేణిపైగా చొచ్చుట రాకుండా చేయాలని జర్మనులు ఈరోజు విశ్వప్రయత్నం చేశారనీ, అమెరికన్ దళాలు జర్మన్ ఎదురుదాడు లన్నిటినీ తరిమివేసినవనీ, రాయిటర్ విలేఖరి ప్రకటిస్తున్నాడు. ష్నీఐఫెల్ ప్రాంతంలో జర్మనులు మరీ తీవ్రమైన ఎదురుదుట్టడి జరిపారు. ప్రూమెకు దక్షిణంగా ఔట్‌బర్గ్‌నద్ద జరిగిన యుద్ధంలో టాంకులు కూడా పాల్గొన్నవి. 28 జర్మన్ టాంకులు నాశనమైనవి. అమెరికన్ సేనలు ఈ ప్రాంతంలో అనువైన కొత్త ప్రాంతాలను ఆక్రమించుకోడానికి స్వల్పంగా తిరోగమించవలసి వచ్చింది.

సోల్ట్‌బర్గు ప్రాంతంలో పట్టణంలో భీకరయుద్ధం చెలరేగింది. సోల్ట్‌బర్గు ఆకెన్‌కు 9 మైళ్లు తూర్పుగా వున్నది. ఇక్కడ మిత్రసేనలు రైన్‌నదిపై పురోగమించకుండా చేయడానికి జర్మనులు ప్రాణాలు తెగించి ప్రతిఘటన సాగిస్తున్నారు. రోజంతా సోల్ట్‌బర్గులో

2 వ పేజీ చూడుడు

'నాజీలకు ప్రాతికూల్యం లేదు'

శాంతిస్థాపనకు మార్గాన్వేషణ

లండన్, సెప్టెంబరు 18: నాజీలకు ప్రతికూలంగా ఇంతవరకూ ఎలాంటి బహిరంగ ప్రదర్శనలూ జరుగలేదు. జర్మన్ నగరాలలో యుద్ధప్రతికూల ప్రదర్శనాలవార్త లింతవరకూ ధృవపడలేదు, అంటూ డెయిలీ టెలిగ్రాఫ్ పత్రిక బెర్లిన్ విలేఖరి వ్రాస్తున్నాడు.

పెద్ద పారిశ్రామిక కేంద్రాలలో ప్రతికూల వర్గాలు సమావేశాల నేర్పాటు చేసుకొని దేశంలోని రాజకీయ సైనిక పరిస్థితులు చర్చించి, శీఘ్రంగా శాంతిని సాధించడానికి మార్గాలనుఅలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. గెస్టపోను ఈ సమావేశాల సంగతి తెలియకపోలేదు. విరివిగా అరెస్టులు జరుగుతూ వున్నాయి.

ఫ్రాన్సులోని ఉపసంహారం అనుకున్నట్లే జరిగిందని నాజీనాయకులు ప్రజలకు చెపుతున్నా, 19.8 లో మాదిరిగానే నాజీసేనలు చెల్లా చెదరై పారిపోవటమే ఇదంతా అని జర్మన్‌లు అనుకుంటున్నారు.

హాలెండ్‌లో యుద్ధప్రజ్వలన

విశేష జర్మన్ బలాల ప్రయోగం

నిజ్మిగెన్, ఆర్నెమ్ పట్టణాలలో తీవ్రసంఘర్షణలు

లండన్, సెప్టెంబరు 21:—హాలెండ్‌యుద్ధం అతి భయంకరంగా సాగుతున్నదనీ, జర్మనులు మొదట కొంత ఖంగారుపడినప్పటికీ ఇప్పుడు బలీయమైన సేనలను యుద్ధరంగంలోకి ఉరికిస్తున్నారనీ రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు. రైన్‌నదిపైవున్న నిజ్మిగెన్‌వద్ద (జర్మనీ సరిహద్దువసమీపంలో) పోరాతిపోరాలేనయుద్ధం సాగుతున్నది. ఆర్నెమ్‌వద్దకూడా పోరు మమ్మరంగానే వున్నది. నిజ్మిగెన్‌వద్ద రైన్‌నదిపైవున్న ప్రధాన వంతెన ఇంకా జర్మనుల చేతిలోనేవున్నది. దచ్చి సరిహద్దునుంచి రైన్‌వద్దను పోయేమార్గాన్ని మిత్రసేనలు జాగ్రతగా రక్షించుకుంటున్నవి.

తీవ్రయుద్ధం

లండన్, సెప్టెంబరు 20: హాలెండ్‌లో ఆర్నెమ్ పట్టణంచుటూ తీవ్రయుద్ధం జరుగుతున్నదని 'సుప్రీమ్' కార్యాలయ ప్రకటన తెలియజేస్తున్నది. ఈ యుద్ధంలో మిత్ర పారాషూట్ దళాలు సైతం పాల్గొంటున్నవి. నిజ్మిగెన్ పట్టణంలోనూ, పట్టణ పరిసరాలలోనూ కూడా భీకరయుద్ధం సాగుతున్నది. వాతావరణ పరిస్థితి సరిగా లేకపోయినప్పటికీ మిత్ర పారాషూట్ దళాలకు విమానాలద్వారా కొన్ని సరఫరాలు ఈరోజు అందజేయబడినవి.

నిజ్మిగెన్‌కు ఈశాన్యంగావున్న వాల్‌నది దక్షిణపుఒడ్డును ద్వితీయబ్రిటిష్‌సైన్య కవచగస్తీదళాలు చేరినవని రాయిటర్ ప్రత్యేక విలేఖరి ప్రకటిస్తున్నాడు.

మిత్రసేనలు హాలెండులో శీఘ్రగతిని పురోగమించినవని బర్నెట్ హోవర్ కార్యాలయ ప్రకటన.

ఆర్నెమ్ పట్టణం లెక్‌నది ఒడ్డున నిజ్మిగెన్ పట్టణానికి 10 మైళ్ల దూరంలో వున్నది. గతరాత్రి జర్మన్ విమానాలు విండ్‌హోవెన్‌పై దాడి చేసినవి.

మధ్యహాలెండులో ఆర్నెమ్ ప్రాంతాన వాయుమార్గాని దిగిన మిత్ర సైనికులపై జర్మన్‌సేనలు వరసగా మట్టకులు జరిపినవని జర్మన్ ప్రకటన తెలియజేస్తున్నది జర్మన్ విమానదళాలు కూడా ఈ ముట్టడులలో బాగా సహాయపడినవట.

మిత్రసేనలు అద్భుత సహకారంతో పని చేస్తున్నవి వీరు సాగిస్తున్నయుద్ధ, గర్జిత కార్యక్రమం ప్రకారం ఫలప్రదంగా సాగుతున్నది.

మాస్టిర్ట్‌కు ఉత్తరంగా సీజ్‌ఫ్రీడ్ శ్రేణి రక్షణలు దాదాపు నిరుపయోగం చేయబడినవి; 1940 లో మాజినో శ్రేణికి పట్టిన దుర్గతే, నేడు సీజ్‌ఫ్రీడ్ శ్రేణికి పట్టిందని చెప్పవచ్చు.

రైన్‌నదిపైకి పురోగమించడానికి మిత్రసేనలు ఏర్పాటు చేసుకున్న స్థావరం నైశాల్యం హెచ్చింది. ఈ స్థావరం విండ్‌హోవెన్ మొదలు డ్యూజెల్ పట్టణంవరకు విస్తరించివున్నది. డ్యూజెల్ మిత్రసేనల చేతులలోనే, నిజ్మిగెన్‌కు సుమారు 7 మైళ్ల దూరంలోవున్నది. నిన్న ఆర్నెమ్ ప్రాంతంపైకి 50 జర్మన్ ఫైటర్ విమానాలు వచ్చినవి. వాటిలో 18 కూల్చబడినవి.

దక్షిణ హాలెండులో మిత్రసేనలు స్టిర్డ్రు పట్టణాన్ని, ఆమ్‌స్టర్‌డామ్ పట్టణాన్ని పట్టుకున్నవి.

'గాతిక్ దుర్గశ్రేణి ఛేదింపబడెను'

లండన్, సెప్టెంబరు 20: నేటి మిత్రకార్యాలయ ప్రకటన యిలా తెలుపుచున్నది.

ఫ్లారెన్స్ ఉత్తరంగా గాతిక్ దుర్గశ్రేణిలో ఒకవారంరోజులు అమెరికన్ సేనలు భీకరంగా పోరాటం సాగించి జర్మనురక్షణశ్రేణిని ఆరుమైళ్ల పొడవునకు ఛేదించి ఫెరెంజోలా అను ముఖ్యమైన రోడు కేంద్రమునకు మూడుమైళ్ల చేరువ చేసెను. ఈగండికి సార్వభౌమలలో అమెరికన్, బ్రిటిషు ఇండియన్, బ్రెజిలియన్ సేనలు బలమైన శత్రురోధం లెక్కచేయకుండా ముందడుగు వేస్తున్నారు.

ఏడ్రియాటిక్ తీరంలో ప్రబల శత్రునిరోధం ఎదుర్కొంటూ కెనడా గ్రీసు సేనలు రిమినీ రక్షణలను సమీపిస్తున్నవి. అనిసాన్ పోర్టునాట్ అనే గ్రామంమీద విజృంభిస్తున్నవి.

ఎడమవైపున బ్రిటిషు భారతీయసేనలు సాన్‌మారినో పట్టణం సరిహద్దువరకు సమీపించి అక్కడికి ఉత్తరాన గిలిసెర్జుగావే అనే గ్రామమును ఆక్రమించినవి.

ఉత్తర ఆల్పస్ పీడ్‌మాంటు ప్రదేశాలలోని ఇటాలియన్ దేశభక్తులు జర్మనులపై తిరుగబడి అన్నిచోట్లలోనుండి వారిని వెడలగొట్టుటకు యత్నించాలని జనరలు ఆలెగ్జాండరు వారికొక విన్నపం బ్రాడ్కాస్టు చేసెను. (రాయిటర్)

నౌకాస్థావరాల అవసరం

మిత్రులకు, శత్రువుకు నోటీసివ్వ సంకల్పం

చికాగో, సెప్టెంబరు 20: ఈయుద్ధములో అమెరికను సైనికులు జయించిన ద్వీపములన్నిటిని అమెరికావారు వుంచుకొనుటకనుగుణమని నేడు సెనేటు విదేశాంగ సంబంధముల కమిటీ అధ్యక్షుడు చెప్పెను. "అమెరికా భవిష్యత్ శాంతి భద్రతలను గారంటీ చేయుటకుగాను, అట్లాంటిక్‌లోను, పెసిఫిక్‌లోనూ విమాన నౌకా స్థావరములకై మాకు ద్వీపములు కావలెనని కోరెదము" అని అమెరికావారు తమ మిత్రులకును, శత్రువులకును గూడ నోటీసు పంపవలెనని ఆయన చెప్పెను.

'హిట్లర్ ఎక్కడ?'

జర్మన్ ప్రజల ప్రశ్న

'మా నాయకులు ఏంచేస్తున్నారు'

లండను, సెప్టెంబరు 18: జర్మను ప్రజలను అంతిమఘట్టానికి గో బెల్సు వర్ధంతరూపుచేస్తూ వున్నది. జర్మనీలో మిత్రసేన ప్రవేశించిందని బహిరంగంగా వచ్చేసుకుంటున్నారు. నాజీనాయకులు.

రాబోవు కొద్దివారాల్లో దారుణమైన విపత్సంఘటనలు జరుగనున్నవని జర్మను పత్రికలూ, రేడియో వ్యాఖ్యాతలూ సూచిస్తున్నారు.

"హిట్లర్ ఎక్కడో? మా నాయకులంతా ఏంచేస్తున్నారు" అనే ప్రశ్నలే ప్రతి జర్మను పౌరుడు బెర్లినులో అడుగుతున్నారు.

జర్మన్ ఘాక్షరీలలో పనిచేస్తూవున్న వేలాది ఫ్రెంచి, డచ్, బెల్జియన్ కార్మికులు "మమ్మల్ని మా దేశం పోనివ్వండి" అని నిష్ఠురంగా అడిగేస్తున్నారు.

అని డెయిలీ మెయిల్ పత్రిక స్టాక్‌హోమ్ విలేఖరి వ్రాస్తున్నాడు.

మిత్రసేనలు జర్మనీలో ముందుకు నెట్టుకుపస్తూవుంటే ప్రజలు భూ దగ్ధ విధానాన్ని నాజీనాయకుల పౌద్గరిక నను సరించి, అనుసరిస్తారని తోచదు. జర్మన్ సైనికవర్గాల్లో ఇదే అభిప్రాయం ప్రబలి ఉన్నట్లు తెలుస్తోంది.

'దాన్‌రీచ్' పత్రికలో గోబెల్స్ మన మార్గం విషాదకరములద్వారావుంది అని వ్రాసినాడు.

జర్మన్‌లకు కొత్త ఉపసంహారవ్యూహం అనేకచిక్కుప్రశ్నలను తెచ్చిపెడుతోంది నాజీనాయకులకు.

"1942 లోని రంగంలో మూడవవంతు విస్తీర్ణంలోనే మనం ఇప్పుడు పోరాడాల్సి వుంది. మన అంతఃశ్రేణిల్లో వివిధ ప్రాంతాలనుంచి సైనికుల రప్పించి తీవ్రంగా ప్రతిఘటన సాగింప వీలవుతుంది" అని జర్మన్ మిలిటరీ వ్యాఖ్యాత కెప్టెన్ బార్టుమన్ జర్మనుప్రజలకు చెప్పుచున్నాడేగాని ప్రజలకు 'అంతర్‌శ్రేణి'ని గురించి నచ్చజెప్పటం పత్రికలకూ, రేడియో వ్యాఖ్యాతలకూ చాలా కష్టంగా వుంటుంది.

సిరియా, లెబనాన్‌దేశాల స్వాతంత్ర్యము

అమెరికా అంగీకారము: కార్డెల్‌హల్ ప్రకటన

వాషింగ్టను, సెప్టెంబరు 20: సిరియా, లెబనాన్ దేశముల స్వాతంత్ర్యమును అమెరికా సం॥ రా॥ లవారు అంగీకరించిరి.

ఈ రెండు దేశములలో ప్రత్యేక రాయబారులను నియమించి, తద్వారా సిరియా, లెబనాన్ దేశముల స్వాతంత్ర్యమును అమెరికా అంగీకరించెనని విదేశాంగ మంత్రి కార్డెల్‌హల్‌గారు గావించిన ఈ క్రింది ప్రకటన అమెరికా ప్రభుత్వమువారికిని, ప్రజలకును సంతోష కారణమైనది: "సిరియా, లెబనాన్ దేశములు ఉత్తరోత్తర స్వాతంత్ర్యము పొందు హక్కు ఫ్రాన్సుకొసంగబడిన మాండేటు పరతుల ద్వారా అంగీకరింపబడి యుండెను. 1941 సం॥ మున, సిరియా స్వాతంత్ర్యము విషయమై పదమాస్కసులోను, లెబనాన్ స్వాతంత్ర్యము విషయమై బీరటులోను ప్రాక్లమేషను గానింపబడిన నాటినుండియు, యుద్ధావసరములకు లోబడి రెండు దేశముల ప్రభుత్వములకు ముఖ్యమైన అధికారములు సంక్రమింప జేయబడినవి. అధికారములు నిట్లు సంక్రమింప జేయుటలో ఫ్రెంచివారు చాల తోడ్పడిరి.

"ముందు ప్రపంచశాంతికిని, అభివృద్ధికిని అందరు కలిసి చేయవలసియున్న పనులలో స్వతంత్రదేశములగు సిరియా, లెబనానులు తోడ్పడునని విశ్వసించుచున్నాను."

"1934 సం॥ ఏప్రిల్ 4 వ తేదీని అమెరికావారును, ఫ్రాన్సువారును గావించుకొనిన ఒడంబడికలో సిరియా లెబనాన్ దేశములలో అమెరికా సం॥ రా॥ ల యొక్కయు, అమెరికాదేశస్థులయొక్కయు హక్కులు నిర్వచింపబడినవి. అమెరికావారు సిరియా, లెబనాన్ దేశములతో కొత్త ఒడంబడికలు చేసికొనువరకు ఈ హక్కులు యథాప్రకారముగా నుండును. ఇందువిషయమై అమెరికా ప్రభుత్వమువారికిని, సిరియా, లెబనాన్ ప్రభుత్వముల వారికిని మధ్య నడిచిన లేఖలు త్వరలో ప్రకటింపబడును." (రాయిటర్)

డంబర్టను ఓక్సులో ఏకాభిప్రాయం

వాషింగుటను, సెప్టెంబరు 20: యుద్ధానంతరం ప్రపంచశాంతి రక్షణకు ఏర్పరచవలసిన అంతర్జాతీయసంఘపు నిర్మాణం గూర్చి డంబర్టను ఓక్సులో బ్రిటను, అమెరికా, రష్యా ప్రతినిధులకు ఏకాభిప్రాయం కుదిరినదని అమెరికా విదేశాంగ శాఖోద్యోగి ఒక ప్రకటన గావించిరి.

నాజీచండశాసనం

స్టాక్‌హోం, సెప్టెంబరు 20: గతరాత్రి 1700 మంది జేమ్ పోలీసులను డెన్మార్కునుంచి జర్మనీకి పంపించివేసినట్లు స్టాక్‌హోంనుంచి వార్త. డెన్మార్కు దేశమంతటా సర్వకాత్మకపమ్మె ఇప్పటికీ సాగుతునేవున్నది. కోపెన్‌హాగన్‌లో భయంకరమైన సంఘర్షణలు జరిగినవి.

జేమ్ పోలీసుదళాలను జర్మనులు రద్దుచేసే వేళారని జర్మనుల అదీనంకింద పనిచేసే జేమ్ రేడియో ప్రకటిస్తున్నది. ఎవరివద్దనైనా ఆయుధాలున్నట్లు కనబడినట్లయితే, అట్టివారిని వెంటనే షూట్ చేయడమువుందనిగూడా ఈ హెచ్చరికలు జారీ అయినవి. రాజధానిలో మారణకాండగా సంఘర్షణ జరిగిందనిగూడా ప్రకటన తెలుపుచున్నది.

దూరప్రాచ్యంలో వ్యవసాయాభివృద్ధి

వివిధరాజ్యముల ప్రతినిధుల సమావేశం

వాషింగుటను, సెప్టెంబరు 20: దూరప్రాచ్యంలో వ్యవసాయవిధానాన్ని అభివృద్ధి చేయుటవిషయమై చర్చించుటకు త్వరలో ఇచ్చట ఒకసమావేశం ప్రారంభమైనది. మిత్రరాజ్యాలు తటస్థరాజ్యాలనుండి అనేకరకర్గాల ప్రతినిధులు దాదాపు 200 మంది సమావేశానికి వచ్చియుండిరి. భారతదేశంనుండి 15 మంది ప్రతినిధులు వచ్చియుండిరి. భారతదేశపు వ్యవసాయక సమస్యలను పరిష్కరించుటకై ఈ సమావేశంలో ప్రయత్నాలు జరుగునని ఒ. భారతదేశపు ప్రతినిధి రాయిటరు ప్రతినిధికి తెలిపెను.

అమెరికా సంయుక్తరాష్ట్రముల ఉపాధ్యక్షుడు హెన్రివాలస్‌గారు సభను ప్రారంభిస్తు నూతన పరిశోధనల నవలంబించి ఉత్పత్తిని అధికము చేసికొనుటకై చైనా ఇండియా ఇతర ఆసియా రాజ్యాల ప్రజలకు అన్నివిధముల సహాయపడుట అవసరమని చెప్పిరి. దూరప్రాచ్యంలో జీవితప్రమాణాన్ని అధికం చేయుటకై కృషి సలుపుట అవసరమిరి.

పెలెల్యూదీవి

చాలావరకు మిత్రవశమైనది

జపాన్ పట్టణం ఆక్రమణ

వాషింగుటన్, సెప్టెంబరు 20: అమెరికన్ నౌకాబలాలు పెలెల్యూదీవిలో శత్రువు బలముగా ప్రతిఘటన సాగిస్తుపట్టికి తూర్పుకోస్తాలో చాలాభాగమును ఆక్రమించుకొన్నవని నౌకాశాఖ దెలుపుచున్నది.



నాజీచండశాసనం

స్టాక్‌హోం, సెప్టెంబరు 20: గతరాత్రి 1700 మంది జేమ్ పోలీసులను డెన్మార్కునుంచి జర్మనీకి పంపించివేసినట్లు స్టాక్‌హోంనుంచి వార్త. డెన్మార్కు దేశమంతటా సర్వకాత్మకపమ్మె ఇప్పటికీ సాగుతునేవున్నది. కోపెన్‌హాగన్‌లో భయంకరమైన సంఘర్షణలు జరిగినవి.

జేమ్ పోలీసుదళాలను జర్మనులు రద్దుచేసే వేళారని జర్మనుల అదీనంకింద పనిచేసే జేమ్ రేడియో ప్రకటిస్తున్నది. ఎవరివద్దనైనా ఆయుధాలున్నట్లు కనబడినట్లయితే, అట్టివారిని వెంటనే షూట్ చేయడమువుందనిగూడా ఈ హెచ్చరికలు జారీ అయినవి. రాజధానిలో మారణకాండగా సంఘర్షణ జరిగిందనిగూడా ప్రకటన తెలుపుచున్నది.

వధువు కావలెను

ధనవంతుడు, విద్యావంతుడు, రూప వంతుడు, గుణవంతుడు అయిన యిరువది సంవత్సరముల వైశ్యయువకుని వివాహమాడుటకు రూపవతి, విద్యావతి, గుణవతి అగు వైశ్యయువతి కావలెను. వివరములకు బాక్సు నెం. 1146 c/o ఆంధ్రపత్రిక అని వ్రాయుడు.

WANTED

WANTED CANDIDATES DESIROUS of civil Railway service. Monthly scholarship. Rail fare paid. Apply with stamp to:-The Manager, Indian Railways Training School, Ambala City.

WANTED

WANTED IMMEDIATELY Special Agents on decent terms in the following centres of the Districts named hereunder:

Vizag Dist.: Vizagapatam, Palkonda, Chicacole, Bobbili, Anakapalle & Jeypore.

Anantapur Dist.: Tadpatri, Guntakal and Dharmavaram.

Cuddapah Dist.: Rajampet, Yerlagunta.

Kurnool Dt.: Dhone, Nandikotkoor, Cumbum.

Nellore Dt.: Kanigiri, Gudur, Kavali.

Chittoor Dt.: Madanapalle, Pakala, Chittoor, Kuppam.

Previous experience and Guarantee essential.

Apply to:—
New India Assurance Co., Ltd., Nos. 4/5, First Line Beach, Madras.

"ROVER FOUNTAIN PEN FREE"

"SUN-SHINE" is an excellent wonderful tonic for health, Vigour, and Vitality. If you are weak and run down to old age at 30-40, put this great scientific invention to the test, it will make you a man of true spirit, healthy and full of driving force. You can be young by taking SUN-SHINE. Try today and enjoy the real pleasures of life. No price for youth and no youth for price. Simply to popularise in all over India we have fixed Rs. 4/- per bottle only, postage free. A "Rover Fountain Pen", England made with 14-Ct. gold nib will be given to the first few purchasers of every town' But the prize will be given to him, who will distribute our hand bills in the town according to the fixed instructions which we send with the medicine.

Note: See the remark of 'First, Purchaser" on the V. P. Parcel, so that you may be entitled to get the pen free above. Send order, to-day for medicine, SUN-SHINE, as tomorrow may be too late. Such chance comes rare in life. Write in English only, order to:- 5 (2-69)

THE EUROPEAN SCIENCE INSTITUTE,
FEROZEPUR CITY (N. INDIA)

ఏ వయసులో నైనా అజీర్ణము కడుపులోని అన్ని జిబ్బులకు నిరపాయకరమైనది

HEWLETTS

హ్యూలెట్సు మిక్చర్
70 యేండ్లకుపైగా పేరొందినది.

4 ఔన్సులు 10 ఔన్సుల సీసాలలో దొరకును.
కెమిస్టులందరిద్దను బజారులలోను దొరకును.

గంటల పంచాంగం

తారణ సం॥ ఆశ్వయుజ శు॥ పంచమి
1944 సం॥ సెప్టెం 22 శుక్రవారం
శు॥ పం రా 1-10 వరకు సా 7-50 వర్జ్యం రా 12-4 మొ 1-44 వ.
శు॥ షష్ఠి సెప్టెంబరు 23 శనివారం
శు॥ ష రా 1-31 అనూ రా 8-55 వర్జ్యం రా 2-41 మొ 4-19 వ.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ ఆశ్వయుజ శు॥ పంచమి శుక్రవారము

ప్రభుత్వము - వ్యవసాయము

భారత వ్యవసాయ ఆర్థిక విధానమునందు తీరని పెద్దలోటు ఏదో ఉన్నదను విషయము యుద్ధము వచ్చినపిమ్మట బాగుగ వ్యక్తమయినది యుద్ధము ఆరంభమైనప్పటినుండి ధరలు పెరుగు ముఖముపట్టినప్పటికీకూడ సస్యాభివృద్ధి దేశావసరములకు తగినట్లుగా పెరుగకపోవుట అసాధారణముగ కనుపడకపోదు. 1939-40 సం॥ నుండి, 1942-43 వరకు వ్యవసాయిక లెక్కలను పరిశీలించిన, దేశము యొక్క సస్యము అభివృద్ధిపొందినట్లు ఏమాత్రమును కనుపడదు. 1939-40 సం॥ లో భారత దేశమున వియ్యము పంట 2 కోట్ల 58 లక్షల టన్నులు వచ్చినది. 194-42 సం॥ లో 2 కోట్ల 43 లక్షల 33 వేల టన్నులు మాత్రమే పండినది. 1944-45 సం॥ మార్చి 31 తేదీకి అంతమయ్యే రెండుసంవత్సరములకు పూర్వపు పంటకన్న అదనముగా 45 లక్షల టన్నులు ఎక్కువ ఆహార ధాన్యములు పంట పండునని భారత ప్రభుత్వమువారు అంచనా వేసిరి గాని, అసలు ఇప్పటికి 10 లక్షల టన్నులకన్న పెరుగుదల లేదని నిన్న మా న్యూఢిల్లీ విలేఖరి పంపినవార్తవల్ల తెలియగలదు. ప్రభుత్వము అంచనా వేసిన 45 లక్షల టన్నుల అధిక ఆహార ధాన్యము, వారి సస్యాభివృద్ధి విధానమువల్ల గాక, పంటల సమృద్ధి వలననే నని అనుచున్నారట. ఇండియా ప్రభుత్వము అమలుపరచిన సస్యాభివృద్ధి కార్యక్రమమునకు రాష్ట్ర ప్రభుత్వములకు గ్రాంట్లు ఇచ్చిన పిమ్మట కూడ ఫలితము ప్రోత్సాహకరముగ లేదని బోధపడుచున్నది. 1944-45 సం॥ లో తమ అధికాహారోత్పత్తి కార్యక్రమమువల్ల ఆహారధాన్యము పంట 1-7,137, టన్నులు ఎక్కువ అవునని మద్రాసు ప్రభుత్వమువారు గత మాసమున ప్రకటించియుండిరి. కాని బియ్యము నిలువ స్థితి అసంతృప్తికరంగా ఉన్నదని, సకాలములో వాసలు సరిగా రానందువల్ల కొన్ని జిల్లాలలో ఉత్పత్తికి భంగము కలుగునని ఈ మధ్య ప్రకటించియుండిరి. ప్రభుత్వమువారు ధనము వెచ్చించి సస్యాభివృద్ధి కార్యక్రమము ఒకటి అమలు జరిపినప్పటికి వ్యవసాయ పంట మొత్తము దేశము యావత్తు ఇంత అసంతృప్తికరమైన ఫలితము లిచ్చుటకు కారణ మేమిటి? ప్రభుత్వమువారి అధికాహారోత్పత్తి పథకమునందే లోప మున్నదా? అధికాహారోత్పత్తి ఏ కొద్ది ప్రాంతమునకు లాభసాటి యనవచ్చును గాని దేశము యావత్తు సస్యాభివృద్ధికి తోడ్పడజాలినదిగా లేదు. అధికాహారోత్పత్తి నిధానము లాంచనాయుతమైన ఉపచారము గాని అసలు జాడ్య నివారణకు తగినది కాదు. భారత దేశము ప్రధానముగా వ్యవసాయిక దేశమైనపుడు, ఆహారధాన్య విషయములో పరదేశ దిగుమతుల మీద ఆధారపడవలసి వచ్చుట హాస్యాస్పదము. మొదట ఎలా ఉన్నప్పటికీ, యుద్ధము వచ్చి 5 సంవత్సరములయిన తరువాత కూడ, ఇంకను ప్రధానాహార వస్తువులకు లోటు ఏర్పడుట సిగ్గుపడవలసిన విషయము. యుద్ధమున్నా, లేకపోయినా, ఆహార ధాన్యము విషయములో దేశము స్వయం సమృద్ధిగ అగునట్లు చూడవలెను. ప్రభుత్వము కనుక ఒక దీర్ఘకాలప్రణాళికను సిద్ధపరచి దాని ప్రకారము ఏక మొత్తముగా సస్యాభివృద్ధికి ప్రయత్నించిన గాని ఆహారసమస్య పరిష్కారము కాదు.

అధికాక వ్యవసాయము ఇన్నీ నాళ్లుగ ప్రజలకు గిట్టుపాటుగ లేదు. యుద్ధము వచ్చిన తరువాత ధాన్యముల ధర పెరిగినప్పటికీ, వ్యవసాయమున కవసరమైన ఖర్చుకూడ పెరిగిపోయినది. అందువల్ల వ్యవసాయము అధికారులు చెప్పుచున్నంత లాభసాటిగ లేదు. రేపు యుద్ధము ముగిసే సరికి ధరలు మరీ పడిపోయిన, వ్యవసాయము ఎడల ప్రజలకు అశ్రద్ధ ఏర్పడగలదు. కాబట్టి యుద్ధానంతర పునర్నిర్మాణ ప్రణాళికలను తయారు చేయించుటలో ఈ అంశమును జ్ఞాపకముంచుకొని భారత పరిశ్రమలు, వ్యవసాయము సమన్వయముగా నడుచునట్లు ప్రభుత్వము తమ వ్యవసాయిక ప్రణాళికను తయారు చేయించుట అవసరము.

మహాత్ముని జన్మదినం

75 లక్షలు కానుకగ సమర్పింప ఏర్పాటులు

బొంబయి, సెప్టెంబరు 20: కస్తూరిబాయి స్మారకనిధికి వసూలైన 75 లక్షల రూపాయలు మహాత్మునకు సేవాగ్రామములో అక్టోబరు 2-వ తేదిన వారి 75-వ. జన్మదినము నాడు కానుకగ సమర్పించుటకై తగు ఏర్పాటులు గావింపబడుచున్నవి. భారత దేశములో ప్రముఖులు దాదాపు నూరు మందికి నిధికార్యదర్శులు ఆహ్వానములు పంపియున్నారు.

ప్రత్యేకంగా ఒక జన్మదిన సంపుటి తయారుచేయబడినది. ఇందు 125 ఫోటోలు రంగుచిత్రాలు, మహాత్ముని జీవితవివరాలు చేర్చబడియున్నవి. నందలాలు బోగారిసు చిత్రాలుకూడ కొన్ని ఇందులో వున్నవి. ఈగ్రంథం రూ. 25/- విక్రయింపబడుచున్నది. ఈగ్రంథపు ప్రతి యొకటి, గ్రంథవిక్రయంవల్ల వచ్చినలాభం జన్మదినాడు మహాత్మునకు సమర్పింపబడును. నిధి కార్యదర్శులు ఈ సెలాఖరుకు సేవాగ్రామ్ చేరుకొనెదరనియు, ఈ కానుక సమర్పణ సభ విషయమై అన్ని ఏర్పాటులు స్వయంగ తనిఖీ చేయుచునరనియు తెలియుచున్నది.

గాంధి జిన్నా సంభాషణలు జరుగుచున్నందున ఆ కానుక సమర్పణ బొంబాయిలో జరుగవలెనని కొందరు సూచించిరి. కాని ఇరులకు మహాత్ముడు అంగీకరించ లేదనియు, బొంబాయి సంభాషణలు తాత్కాలికంగ అంతరాయం ఏర్పడినచో సేవాగ్రామ ఆశ్రమంలోనే ఆ సభ జరుగవలెననియు మహాత్ముడు సూచించినట్లు తెలియుచున్నది జిన్నాతో సంభాషణలు ఎట్టి స్థితిలో నున్నను అక్టోబరు 2వ తేది నాటికి మహాత్ముడు సేవాగ్రాం చేరుకొనెదరు. (యు. ప్రె.)

లండన్‌లో గాంధిజీ జన్మదినోత్సవం

లండన్, సెప్టెంబరు 20: అక్టోబరు 2వ తేదీన గాంధిజీ జన్మదినోత్సవం జరుపడానికి కాక్స్‌హోల్‌లో భారతీయుల సమావేశం జరుగనుంది. పెర్నెల్ బాట్లెట్, లెవరెడ్ కౌర్టర్ గారు ఇవర్‌మాంటే గ్యూ, శ్రీమతి జోయాజపేకీ, లెనార్డ్ పాల్సన్ మున్నగువారు ఆ సభలో ప్రసంగిస్తారు.

భారతీయ సైనికులపై లేనిపోని దూర్లు

తారాసింగు విమర్శ

అమృతసర్, సెప్టెంబరు 20: అకాలీ నాయకుడైన మాస్టర్ తారాసింగుగారు ఈ క్రింది విధంగా ఒక ప్రకటనచేశారు:

"భారతదేశంలోని పరిస్థితులను గురించి అమెరికను అధ్యక్షునికి ఫిలిప్సు పంపినట్లు అమెరికానుంచి వచ్చిన వార్తలను బట్టి దేశమంతటా మారుమోగిపోతున్న నిశిత సమీక్ష బహుశా 1942-43 నాటి స్థితిగతులను మనస్సులో పెట్టుకొని చేసిందయివుంటుందని నా వుద్దేశ్యము. అందులోని అనేక విషయాలనుగురించి, అందులోనూ ముఖ్యంగా భారతీయసైన్యాన్ని గురించి ఫిలిప్సు చెప్పినట్లుగా చెప్పుకొంటున్న విమర్శనవిషయమై ఇక్కడా, ఇతర త్రా కూడా వాదోపవాదాలు చాలా చెలరేగి పోతున్నాయి. ఫిలిప్సు వ్యక్తిపరంగా ఎందుకిటువంటి వ్యాఖ్యచేశాడా అనే విషయమై నలుగురూ నాలుగువిధాల అభిప్రాయాలు వెల్లడిస్తున్నారు. అయితే, ఆయన తనకు ప్రమాణంగా ఇక్కడ భారతీయసేనలకు నాయకత్వం వహించి నడిపిస్తున్న స్టిల్వెల్ సేనాని అభిప్రాయాన్నే ఉదాహరిస్తున్నందుకు సంతోషించినట్లు తోచదు. ఏతావతా, భారతీయ సైనికులపై పడవేసిన ఈ అపవాదాన్ని ఫిలిప్సుకన్నా స్టిల్వెల్ సేనానియే ఎక్కువ బాధ్యుడుగా కనబడుతున్నాడు. నిజంగా ఇవేగనక స్టిల్వెల్ సేనాని అభిప్రాయాలయినట్లయితే, మరి భారతీయ సేనలను ఆయన అజమాయిషీక్రింద పెట్టనే పెట్టకూడదు.

"సిక్కు పైకములు సంపాదించేసంపాదనకంటె సిక్కులైతులే ఎక్కువ సంపాదిస్తున్నారు. ఈజాతిలోగనక సమష్టికుటుంబపద్ధతే లేకుండావుండి, సేనలో చేరిపోయిన సిక్కులకుటుంబాలను వారి రైతుబంధువులే పోషించకుండా వుండివుంటే సిక్కుపైకములతాలూకు యెన్నో కుటుంబాలు ఇప్పటి స్థితిగతుల్లో నిజంగా మునుల నూడిపోయివుండేవి.

"భారతదేశం గనక బలమత్యాన్ని, స్వాతంత్ర్యాన్ని సంపాదింప గలిగితే భారతీయ ప్రజలయొక్క, భారతీయ సైనికుల యొక్క ఉత్సాహం ఇతోధికంగా వృద్ధిచెందుకుందనటకు మాత్రం లవలేశమూ సందేహంలేదు. అయితే ఇంకొక్క సంగతి: సిక్కులనూ, తదితరమైనాటివి వర్గాలనూ ఉపేక్షించి కేవలమూ హిందువులూ ముస్లిములమధ్యనే భారతదేశం గనక విభజింపబడితే అది దేశంలో దురభిప్రాయాలు చెలరేగడానికీ, మనస్సులు వికటించడానికీ, కడుపుమంటలకూ, మనఃభేదాలకూ ప్రబల కారణమయి తీరుతుంది. అందువల్ల దేశంలో ఉత్సాహం ప్రబలడంపోయి, అవ్యవస్థ నేర్పడి, దేశమంతా అవ్యవస్థితిలో పడిపోయి కలహించుకుపడుతుంది"

భారత స్వాతంత్ర్యం

బ్రిటను స్త్రీల సంపూర్ణ సానుభూతి

లండను, సెప్టెంబరు 21: యుద్ధం ముగియుకాలం సమీపించు కొలది ఎన్నికలకాగాను బ్రిటనులోని వివిధ రాజకీయ పక్షములు సిద్ధపడుచున్నవి. లేబర్ యూనియను కాంగ్రెసుకు చెరిన స్త్రీల మహాసభ సమావేశం రాబోవు నెల లీడ్సు పురలో జరుగనున్నది. పరిశ్రమలలో స్త్రీలకుండవలసిన స్థానం మున్నగు సమస్యల గూర్చియే గాక, ఈసమావేశంలో భారత సమస్యపై ముఖ్యంగ చర్చ జరుగునని తెలియుచున్నది.

బొంబయి సంభాషణలు

అక్టోబరు నెలవరకు సాగునట్లున్నవి

బొంబాయి, సెప్టెంబరు 21: ఎవరు తలపనివిధంగ గాంధి జిన్నా సంభాషణలు ఇంకను దీర్ఘకాలం జరుగునను సూచనలు కనపడుచున్నవి. ఈవారం మధ్యలో సంభాషణలు ముగియునని తలపబడెను. కాని ఇప్పటి పరిస్థితులుచూడ ఈ సంభాషణలు ఈ నెలాఖరుకు కూడ ముగియవనియు, గాంధిగారు కొంత విరామంకోరి అక్టోబరు 2వ తేది సేవాగ్రాం వెళ్లి మరల తిరిగి వచ్చి సంభాషణలు సాగించెదరనియు తోచుచున్నది:

పాకిస్థాను స్థాపనకుపూర్వం ప్రజాభిప్రాయం పోట్లద్వారా తెలిసికొనవలయునను రాజగోపాచారిగారి ప్రణాళికలో ముఖ్యాంశముగ నున్నది. జిన్నాగారు ఇందులకు అంగీకరించుట లేదనియు ప్రజాభిప్రాయము తీసికొనకయే పాకిస్థాను ఏర్పరుపవలెనని కోరుటసమంజసమనియు సూచించుచున్నదని వాపించుచున్నట్లు తెలియుచున్నది. ఈ విషయంగూర్చి ఏర్పడిన భేదాభిప్రాయంవల్లనే సంభాషణలు ఇంతదీర్ఘకాలం సాగుచున్నట్లు ఊహింపబడుచున్నది. కాని రెండుదినముల క్రితం మహాత్ముని ఆశావంతమగు ప్రకటనబట్టి సంభాషణలు అతిసరళముగానే సాగుచున్నట్లు స్పష్టమగుచున్నది. (ఆ. ప్రె.)

గాంధి - జిన్నా

'ఇడ్' పండుగనాడు పరస్పర అభివందనాలు

బొంబాయి, సెప్టెంబరు 20: 'ఇడ్' దినోత్సవం సందర్భంలో గాంధీజీ, జిన్నా గార్లు ఒకరి కొకరు అభివందన సందేశముల నంపుకొనిరి.

జిన్నాగారి రోజంతా ప్రశాంతంగా గడిపినారు. కొద్దిమంది మిత్రులకు మాత్రం తమ ఇంటివద్ద దర్శన మిచ్చినారు.

భారతదేశానికి సముచితస్థానం

కలకత్తా, సెప్టెంబరు 20: బంగరాష్ట్ర ప్రధాని ఖ్వాజా సర్ నజీరుద్దీన్ గారు నేటి సాయంకాలం ఇడ్ దినోత్సవం సందర్భంలో ప్రసంగించుచూ గాంధి మహాత్ముడు, జిన్నాగారు కాంగ్రెస్ లీగ్ ఒడంబడికను సాధించితే, ప్రపంచ జాతులలో భారతదేశానికి సముచితస్థానంకొరకు భారతీయులందరూ ఏకమై కోరగలుగునట్లు ఇతర అల్పసంఖ్యాక వర్గములకు హక్కులను, రక్షణలను ప్రసాదించుతారు అని విశదపరచిరి.

"ప్రతి భారతీయునికీ అత్యంత ప్రధానమైనటువంటివన్నీ, మనమందరం ఆత్రంగా ఉన్నటువంటి ఐక్యత ఈ సంవత్సరం సంప్రాప్త మగుగాక యని ఆశించుచూ ప్రార్థించుచున్నాము" అని తమ ప్రసంగాన్ని ముగించుచూ చెప్పారు.

లండన్‌నుంచి సందేశం

లండన్, సెప్టెంబరు 20: ఇచటి ప్రముఖులు కొందరు గాంధీజీకి, ముస్లిం నాయకులు మహమ్మదాలీ జిన్నాగారికి ఈ క్రింది శుభసందేశములు పంపిరి. "మీ ఇద్దరికీ హృదయపూర్వకమగు అభివందనములు. మే మందరమూ, భారత స్వాతంత్ర్యాన్ని ఆకాంక్షించేవారందరూ మీ ప్రయత్నం ఫలించుగాక యని మనస్సా ఆశిస్తున్నాము మా శుభాశీస్సులు"

పెర్నెల్ బాట్లెట్, లెవరెండ్ హెన్రీ కౌర్టర్, కింగ్‌స్టేమార్టిన్, వైయెలెట్ బోక్‌హామ్ కౌర్టర్, రెజినాల్డు సోరెన్సన్, లార్డు ఫాలింగుడన్, కౌరలీకిత్, హెయన్. బ్రెయిల్స్‌ఫర్డు, సిబిల్ థారన్‌డైక్, పామ్‌దత్, బిల్ ఫ్రేడ్ రాబర్ట్స్, హారీ పాలిట్, క్లిమెంట్ డేవిస్, యస్. యు సాకీర్, యం. పి. భండారీ, చునీలాల్ కాపాడియా, వి. కె కృష్ణమీనన్ ప్రభృతులీసందేశములో సంతకం చేసినారు.

అమెరికా పత్రికల్లో

1 వ పేజీ తరువాయి

లండన్, సెప్టెంబరు 20: అమెరికన్ పత్రికల్లో భారతీయవిషయాలు మళ్లా ప్రముఖంగా ప్రకటితమౌతున్నాయి "ఏషియా అండ్ అమెరికా" పత్రిక ఆగస్టు సంచికలో డి వి. టామాకర్ ఇండియాలో వార్తల సెన్సార్‌షిప్‌ను విమర్శిస్తూ వ్రాసిన వ్యాసం చాలా ప్రముఖంగా ప్రకటింపబడింది.

నేడుదయం సంచికలో చికాగో ట్రిబ్యూన్ సంపాదకీయం వార్తల సెన్సార్‌షిప్‌నుగురించి వ్రాస్తూ భారతవ్యవహారాల విషయమై అమెరికా పత్రికల్లో జోక్యం కల్గించుకుంటున్నారని సర్ రోనాల్డు కాంప్‌బెల్, సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయ్‌గారలపై (అభియోగం) తెల్పిన కాంగ్రెసుసభ్యులు కాల్విన్ జాన్సన్‌గార్ని, ఆ విషయం అంతుతేల్చవలసిందని కోరింది. అమెరికాలోని బ్రిటిషు ప్రచారాన్ని అణచివేయాలని జాన్సన్‌గారు ప్రయత్నిస్తున్నారని ట్రిబ్యూన్ పత్రిక తెలియజేస్తూ, బెల్జియన్స్, డచ్ బ్రిటిషు ప్రముఖులు తమసామ్రాజ్యాలను రక్షించుకోడానికి అమెరికాను పురమోగించుకుంటున్నట్లు ఫిలిప్స్ ఉదంతం స్పష్టం చేసింది వ్రాసింది. ఇలాంటి అంతర్జాతీయ కూటమిని అమెరికన్ ప్రజలు నిరాకరించాలని ఈ పత్రిక హెచ్చరిక చేస్తున్నది.

సైనికుల భ్రమ తొలగిపోవుచున్నది

న్యూయార్కు, సెప్టెంబరు 19: అమెరికాలోని ప్రఖ్యాత పత్రికారచయిత ప్రూపియర్‌సన్‌గారు సామ్రాజ్యతత్వము నసరించి జరుపబడుచున్న కార్యాలపై విమర్శిస్తూ ఇట్లు వ్రాసిరి:—

కడవిన యుద్ధ సమాప్తియగు సమయమునందుపలేనే ఇప్పుడుకూడ సామ్రాజ్యతత్వాన్ని అనుసరించియే అన్ని వ్యవహారములు జరుగుచుండుట ప్రజలలో ఇంతవరకు వ్యాపించియున్న భ్రమలు తొలగిపోవుచున్నవి. బ్రిటిషు సామ్రాజ్యం, వారు అట్లాంటికు చార్టరు సూత్రములకు విరుద్ధంగ అనుసరించుచున్న విధానము ఫలితంగ భారతసైనికులు ఉత్సాహంతో పోరాడజాలకున్నారని భారతదేశంలోని అమెరికాసైనికులు అసంతృప్తి ప్రకటిస్తున్నారు. చక్కనిస్నానపు గదులను అమర్చవలెనని ఇబన్‌సాద్ రాజుగారు అమెరికాను కోరుట, అమెరికాప్రభుత్వం ఈ కోరికను నిరాకరించుట, తదనంతరం అరుపుకవులు విధానం అవసరించి ఇందుకు కావలసిన సామగ్రి నంత రప్పించి బ్రిటిషు ప్రభుత్వం వారు ఇబ్‌సాదు కోరికను సఫలపరచుటను ప్రతి అమెరికా సైనికునకును తెలిసిన విషయమే.

లోకోద్ధరణ సంఘం

భారతదేశానికి సహాయం పంపుటకు ప్రతిబంధకాలు

వాషింగటను, సెప్టెంబరు 20: లోకోద్ధరణ సంఘపు, కార్యనిర్వాహక సమితి నిర్ణయించు ఉపసంఘ సమావేశం నేటిదినం జరిగినది. యుద్ధకార్యాలు సాగించు విషయమున మిత్రరాజ్యములకు ముఖ్యమైన దేశాలలోని క్షామబాధను నివారించుటలో లోకోద్ధరణసంఘం కార్యక్రమంలో ఒక భాగంగ యుండవలెనను తీర్మానాన్ని అమెరికా రాయబారవర్గపు నాయకుడు డీన్ అచెసనుగారు ప్రతిపాదించిరి.

భారతదేశపు ప్రతినిధి బాజ్‌పాయ్ గారు తీర్మానాన్ని బలపరుస్తూ లోకోద్ధరణ సంఘమునకు భారతదేశం చెల్లింపవలసిన మొత్తంగూర్చి భారత శాసనసభలో చర్చ జరిగినప్పుడు, ఈ సూత్రాన్ని లోకోద్ధరణ సంఘం అంగీకరింపవలెనని భారత శాసనసభవారు తెలిపినట్లు చెప్పిరి.

ప్రతిబంధకాలు

లోకోద్ధరణ సంఘ సమావేశపు అధ్యక్షుడు నేటిదినం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుచు ఈ తీర్మానం ఆమోదింపబడినను భారతదేశానికి సహాయం పంపుటకు వీలుండదని సూచించిరి. కనీసము కొన్ని నెలలవరకైనను భారతదేశానికి సహాయం అందజేయు విషయమున ముఖ్యంగ మూడు ప్రతిబంధకాల నెదుర్కొనవలసి యుండును. జపానుపై యుద్ధం తీవ్రంగ సాగింపబడుకొలది అన్ని నావలను యుద్ధసామగ్రుల రవాణాకై వినియోగింపవలసివచ్చును. గాన సరకులను నావలద్వారా పంపుట కష్టమగును. లోకోద్ధరణ సంఘంలో సహాయం ఇచ్చు దేశాలు, సహాయం పొందు దేశాలు అని రెండు తరగతులకు చేరిన దేశాలు నాలుగు. భారతదేశ, ఈ సంఘానికి పెద్దమొత్తం చెల్లించుచు సహాయమొసగు దేశముగ నున్నది. ఒక దేశం చెల్లించుమొత్తాన్ని మరొకరూపంలో మరల ఆదేశానికి వాపసుచేయడం సబబుగ యుండదు. ఇది రెండవ ప్రతిబంధకము.

అంతేకాక బిరోపాలో శత్రుఅధీనము నుండి విముక్తియైన రాజ్యాలకు సహాయం పంపువిషయమై సమగ్రమగు ప్లానులు తయారుచేయబడియున్నవి. ఈ ప్లానులను అమలుజరుపుటకు మాత్రమే తగినంత ఆర్థిక వసతి లోకోద్ధరణసంఘమున కున్నవి. ఇండియాకు సహాయంపంపు విషయమై ప్లానులు ఏమీలేవు. ఇది మూడవ ప్రతిబంధకము.

ఇండియా ప్రభుత్వంవారుకోరలేదు

లోకోద్ధరణసంఘం డైరెక్టరు జెనరలు లెహమాను గారు నేటిదినం పత్రికాప్రతినిధులసభలో మాట్లాడుచు యే దేశపు ప్రభుత్వమైనను సహాయము కోరుచు లోకోద్ధరణసంఘమునకు దరఖాస్తు పంపుకొనినప్పుడే సంఘమువారు ఆవిషయమై ఆలోచించెదరనియు, సహాయము నపేక్షించుచు ఇండియాప్రభుత్వమువారింతవరకు దరఖాస్తు పంపలేదనియు ఈ కారణంచేత ఇండియాకు సహాయం పంపు ప్రశ్నయే ఉదయించదనియు చెప్పిరి.

చైనా సైనికస్థితి అత్యంత హీనముగా నున్నది

అమెరికాదేశం సప్లయిలు ఎక్కువచేయును

లండను, సెప్టెంబరు 19: చైనాలో సైనికస్థితి అత్యంతహీనముగా నున్నందున వేలకొలది చైనాసైనికులకు కావలసిన ఆయుధాలిచ్చి తరిఫీదు మెరుగుపరచుటకు ఉన్నత అమెరికన్ అధికారులు ఉద్దేశిస్తున్నారని డెయిలీ మెయిలు న్యూయార్కు విలేఖరి వ్రాస్తున్నాడు. చైనాస్థితి మరింత అధ్వాన్నం కాకుండా ఆపటానికి యిప్పుడు యీలాంటి ముఖ్యచర్యలు గైకొనటానికి చాంగ్ కై షేక్ వాషింగ్టన్ మధ్య రాయబారాలు సాగుచున్నవి. చైనా స్థితి నిజముగా ప్రమాదకరంగా నున్నదని గ్రహించి ప్రస్తుతం చైనాలోయుండే అమెరికా యుద్ధ సామగ్రి ఉత్పత్తిబోర్డు అధ్యక్షుడు డోనాల్డు నెల్సన్ గారు అమెరికానుండి చైనాకు ఎక్కువ సప్లయిలు అందజేయాలని వాషింగ్టన్‌లోని అధికారులను కోరినట్లు విలేఖరి దెలుపుచున్నాడు.

చైనా సైనికస్థితి నిజముగా చాలా ప్రమాదకరంగా నున్నదని ఒకచైనా ప్రభుత్వాధికారి యీనాళ చుంకింలో దలిపెను. చైనాకు డోనాల్డు నెల్సన్ గారి రాక ఫలితముగా మిత్రదేశాలనుండి చైనాకు ఎక్కువ సహాయము అందగలదని తాను విశ్వసించుచున్నట్లు ఆ అధికారి చెప్పెను. (రాయిటర్)

గుంటూరు బిల్లా బోర్డు ఉపాధ్యక్షుని ఎన్నిక

గుంటూరు, సెప్టెంబరు 20: నిన్న గుంటూరు జిల్లాబోర్డు ఉపాధ్యక్షుని ఎన్నిక జరిగెను. శ్రీయుత సి. గోపాలరావు నాయుడు, అడ్వకేటు (బంగోలు), ఉపాధ్యక్షునిగ ఏకగ్రీవముగా ఎన్నుకోబడ్డారు. (స్వ వి.)

సైనికులకు గ్రామస్థులకు ఘర్షణ

శ్రీకాకుళం, సెప్టెంబరు 20: శ్రీకాకుళం తాలూకాలో శ్రీకూర్మాం సమీపంగ నున్న మేలపల్లి గ్రామంలో 18 వ తేదిన గ్రామం సమీపంలోవున్న కొంతమంది సైనికులకు గ్రామస్థులకు ఘర్షణ జరిగినదనియు, ఈసందర్భంలో ఇరువురు గ్రామస్థులు మరణించిరనియు, ఒకరికి గాయములు తగిలినవనియు వార్తవచ్చినది. మిలిటరీ అధికారులు సివిలు అధికారులు దర్యాప్తు చేయుచున్నారు.

విజయం తమదేనని హిట్లర్ కార్యాలయంలో మూర్ఖ విశ్వాసం!

లండన్, సెప్టెంబర్ 20: జర్మనీకి ప్రమాదభరితమైన, క్లిష్టమైన పరిస్థితి ఏర్పడిన ఈ సమయంలో హిట్లర్ కార్యాలయ భోరణినిగురించి జర్మన్ న్యూస్‌ఏజెన్సీ ఇలా తెలియజేస్తున్నది.

"యుద్ధంలో అంతిమవిజయం చేకూరే అవకాశం జర్మనీకి ఇప్పటికీ పున్నదనే హిట్లర్ కార్యాలయంలో దృఢంగా, సిద్ధంగా నమ్ముచున్నారు."

పెద్ద టాంకుయుద్ధం

1 వ పేజీ తరువాయి

ఇంటింటి వద్దా అతిభయంకర మైన యుద్ధం జరిగింది.

ప్రధాన రహదార్లకూడలి అయిన మాయెల్విక్ పట్టణాన్ని మిత్రసేనలు పట్టుకున్నవి. నాన్సీకి 80 మైళ్లు ఆగ్నేయంగా వున్న నాబెల్ సర్ మోజిల్లీని (మోజిల్లీ నది తూర్పు ఒడ్డున వున్నది) కూడా జనరల్ పాటన్ సేనలు స్వాధీనపరుచుకున్నవి.

జర్మనులకు కొత్త ముప్పు

జర్మనీనిరక్షిస్తున్న నాజీసేనలు ఇప్పుడు కొత్త ప్రమాదాన్ని ఎదుర్కొనవలసి వచ్చింది. అమెరికను తృతీయసైన్యకవచ దళాలు మెట్జుకు సైరుతి దిశగా, మోజిల్లీకి తూర్పుగా బ్రహ్మాండమైన బలాన్ని సమకూర్చుకున్నవి. జనరల్ పాటన్ సేనల ఉక్కుపిడికిలి 80 మైళ్లు ముందుకు దూకి జర్మనుల మోజిల్లీ శ్రేణినంతటినీ చాపమడచినట్లు మడిచివేస్తుంది. జర్మనులు ఈ ప్రమాదాన్ని గమనించినట్లే కనిపిస్తున్నది. అందుచేతనే బలీయమైన టాంకుదళాలను ప్రయోగిస్తున్నాడు. అమెరికన్, జర్మన్ టాంకుల మధ్య, కవచదళాలమధ్య భీకరయుద్ధం సాగుతున్నది. మటోశాలీన్స్ పట్టణంలో జర్మనులు టాంకులనే ఫిరంగిస్థానాలగా ఉపయోగించి పోరు సాగించారు. మెట్జ్ వద్ద జర్మనుల ప్రతిఘటన తీవ్రతరమైంది.

నాన్సీకి కొద్దిదూరంలోవున్న "షుగర్ లోఫ్ కొండ" ఇప్పటికి మూడుసార్లు చేతులుమారి చివరకు మిత్రవశమైంది. బెల్ ఫోర్టు కనుమవద్ద కందకాలలోవున్న జర్మనులను అమెరికనులు బాయొనెట్లు ఉపయోగించి తోమివేశారు.

సీజ్‌ఫ్రీడ్ శ్రేణిలోని ప్రధాన రక్షణల నుంచి జర్మనులు బలీయమైన ఎదురుదాడులను సాగిస్తున్నారు.

జనరల్ పాటన్ సేనలు నాన్సీకి ఆగ్నేయంగా 31 మైళ్లలో పోరాడుతున్నవి. బక్కార్టు పట్టణంవద్దనుంచి ఈసేనలు రైన్ నదికి 40 మైళ్లదూరంలోఘూత్రమే వున్నవి.

ఆకెన్‌కు వాయవ్యంగా మిత్రసేనలు టాంకుల సహాయంతో మరికొంతవరకు చొచ్చుకువచ్చినవని జర్మను ప్రకటన. నాన్సీని తాము కోల్పోయామనికూడా జర్మనులు అంగీకరిస్తున్నారు.

జర్మను ఎదురుదాడులు

ఆకెన్ మొదలు నాన్సీవరకు యుద్ధరంగ మంతటా జర్మను ఎదురుదాడుల ఉగ్రతం మరీ ఎక్కువైంది. సీజ్‌ఫ్రీడ్ శ్రేణిలో పడిన గండ్లపైనే ఎదురుదాడులు ముఖ్యంగా సాగుతున్నవి. ఆకెన్‌లో పెద్ద పెద్ద ప్రేలుళ్లు వినవస్తున్నవి. బహుశా జర్మనులు విధ్వంసక కార్యక్రమానికి ఉపక్రమించి వుంటారు. ఐనప్పటికీ అక్కడ ఘోరయుద్ధమే సాగుతున్నది. ఆకెన్‌కు తూర్పుగావున్న గ్రెస్వెనికోను మిత్రసేన చేరింది. దక్షిణదిశన బెల్‌ఫోర్టు కనుమవైపికి మిత్రదళాలు కమ్ముకు పోతున్నారనికూడా రాయిటరు ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు.

లండన్, సెప్టెంబరు 20: బెల్జ్‌నది పశ్చిమ భాగంపైగా జర్మన్ సేనలు తిరోగమనం సాగిస్తున్నవని జర్మన్ విదేశవార్తాసంస్థ ప్రకటిస్తున్నది. ఈనదీ ప్రాంతం డచ్చు భూభాగానికీ, ఆంట్వెర్



లోకప్రసిద్ధి పొందిన
పి. వి. రాజన్ అండ్ కంపెనివారి
శ్రేష్ఠమైన మదరాసు నస్యం
R. S. సుగంధ ముక్కుపొడి.
అన్నిటిలో సాటిలేనిది. ధర వివరములకు వ్రాయుము.
తయారుచేసేవారు } పి. వి. రాజన్ అండ్ కంపెనీ
అర్కోణం Arkonam, N. A. Dt

మా మద్రాసు బ్రాంచి అడ్రెసులో మార్పును గమనింపుడు.
లక్ష్మి యిన్సూరెన్సుకంపెనీ, లిమిటెడ్.
హెడ్డాఫీసు : లాహోర్.
విశ్వాసమును పురిగొల్పు అంకెలు
1943 లో క్రొత్త వ్యాపారము 2 కోట్ల 20 లక్షలకు పైగా.
(గత సాలులోకంటె దాదాపు ఒకకోటి హెచ్చింది.)

అమలులో నున్న వ్యాపారం	10-1/4	కోట్లు పైగా
మొత్తం ఆస్తులు	2-1/2	,,
జీవిత ఫండ్	2-1/3	,,

ఇండియా అంతటా బ్రాంచీలు కలవు.
మా ఎక్స్‌ప్రెస్ స్కీము గురించి వివరాలు తెలుసుకోండి.
సి. ఆర్. శేషన్, ఎం. ఏ., బ్రాంచి మేనేజరు :
లక్ష్మి యిన్సూరెన్సుకంపెనీ, లిమిటెడ్.
4/105, ఆర్మీనియన్ వీధి, మదరాసు.

GENUINE PARTS Ford
వి డి భా గా లు
యి వు డు దొ రు కు త వి.
ఇండియా అంతటను ఫోర్డుడీలర్లు ప్రతి ట్రక్కు యజమానియొక్క అక్కరలను తీర్చుటానికిస్సిద్ధంగా వున్నారు . . . అందువల్ల ట్రక్కులు ఎక్కువ సామర్థ్యంతో పనిచేయగలవు . . . అదే, యేవ్యాపారంలోగూడ లాభకరమైన నిర్వహణానికి ముఖ్యవిషయము. ప్రావిన్షియల్ మోటార్ ట్రాన్స్‌పోర్టు కంట్రోలరుగారు అవసరమని తలచిన ఫోర్డుబండ్లను వుపయోగించువారందరికి, గవర్నమెంటు కంట్రోలుధరలకు, ఫోర్డుడీలర్లద్వారా, అసలు ఫోర్డుభాగాలు పుష్కలంగా సప్లయిచేయబడుతవి. మీ ఫోర్డుడీలరును వెంటనే చూడండి.



ఘోరు ట్రక్కులు
సంయుక్త రాజ్యాల సైనికులు నడుచు ప్రతి రణరంగాలలోను ఫోర్డు ట్రక్కులను చూడవచ్చును. ప్రతి పల్లె బాలురూ యిష్టపడు యాత్రలకు, తీర్థయాత్రలకు, పనిచేసే ట్రక్కులు, గుర్తుపట్టు సామాన్యులకు, పౌరులు ఆకస్మ పక్షులకు, అతి శ్రేష్ఠంగా ట్రక్కులను వుపయోగించే వారందరికు ఆత్యవసర సమయములకు మీ డీలరుగారికి నివేదించండి. మీ ప్రావిన్షియల్ మోటార్ ట్రాన్స్‌పోర్టు కంట్రోలరుగారికి నివేదించండి. మీ విషయంలో ట్రాన్స్‌పోర్టు అధికారులు మీకు సలహాయిచ్చి సహాయం చేస్తారు. మీ విషయం అలా చిన్నదా, ఎవి చేయవలసిన పని మీ లోకల్ ఫోర్డు డీలరు మీకు సలహాయిచ్చి సహాయం చేస్తారు.

FORD MOTOR COMPANY OF INDIA LIMITED
BOMBAY CALCUTTA MADRAS

హిందూపూరులో ప్లేగు

తగ్గు సూచనలు ఎంతమాత్రమూ లేవు

హిందూపురం, సెప్టెంబరు 19: పురములో ముప్పాతికమంది బజారుకు వెళ్లినా, ఆరోగ్యశాఖవారు శాయశక్తులా పని చేస్తున్నా ప్లేగు తగ్గుసూచనలు యిదివరకు ఎంతమాత్రము కనపించలేదు. నిన్నటిరోజు 5 మందికి ప్లేగు తగిలి ఒకరు చనిపోయిరి. ఇదివరకు మొత్తము 100 మందికి ప్లేగు తగిలి 68 మంది చనిపోయిరి. గుడిసెలు వేసుకోవడానికి వలసిన సామానుదొరకుట అతికష్టమైనందువల్ల ప్రజలు ప్లేగు తగిలిన వెంటనే ఇండ్లనుండి పారిపోవుటకు వెల్లినందువల్ల అంటువ్యాధి నలుమూలలా వ్యాపించినది. 4, 5 రోజులుగ రోజు 1, 2 కేసులు కలుగుచుండి ప్రస్తుతము వాటి ఎక్కువ కేసులు జరుగుచున్నాయి. వలసిన సామాన్లు దొరకక ఎండకు తాపుగ వేసుకొన్న హెచ్చుజనుల మరియు తదితర వీధివారిగుడిసెలు కర్రయుచే తుడిచి వేయబడినవి.

తాలూకాలో చిలమత్తూరు, కొట్నూరు, కొల్లకుంట మొదలగు పట్టెలలో కూడ ప్లేగు వ్యాపించియున్నది.

అ. భా. ఆయుర్వేద సమ్మేళనం

బెజవాడ, సెప్టెంబరు 20: శ్రీ డా॥ ప్రకాశచంద్ర శతపథిగారి అధ్యక్షతను సమావేశమై, పట్టణ ఆయుర్వేద మండలివారు 38 వ అ. భా. ఆయుర్వేద సమ్మేళనం ఏర్పాట్లను విపులముగా చర్చించిరి. చెన్నపట్నం యల్. ఐ. యమ్ విద్యార్థుల కోర్కెలను విచారించుటకై ఒకఉప సంఘమును వేయవలెనని కోరడమైనది.

తాలూకా ఎలిమెంటరీస్కూల్ ఉపాధ్యాయ సంఘం

పై సంఘ పంచమ వార్షికోత్సవము కృ. జి. బోర్డు ఉపాధ్యక్షులు శ్రీ యాగురునాథప్రసాద్ బహాదర్‌గారి అధ్యక్షతను జయప్రదంగా జరిగింది. శ్రీమతి గుడిపాటి రంగనాయకమ్మగారు సభలో ఉపన్యసించిరి.

రూపు తెలియని శవం

ధర్మవరం: కదిరిపురంలో కలరాతగ్గింది. 11 వ తేదీన హైస్కూల్ తిరిగి తెరచినారు. కనుముక్కలగ్రామ సమీపంలో రూపు తెలియని శవం ఒకటి కనిపించింది.

కవిసామ్రాట్ జన్మదినోత్సవం

కైకలూరు: కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారి జన్మదినోత్సవం 16 వ తేదీన వేంకటేశ్వరాలయంలో బంధా సూర్యనారాయణగారి అధ్యక్షతను జయప్రదంగా జరిగినది.

చల్లపల్లి: దేవరకోట కోఆపరేటివ్ యూనియన్ ఎన్నికలలో 15 వ తేదీ శ్రీ చంద్ర రామలింగయ్య, ఈ. పరమేశ్వరరావు, కొల్లి సీతారామయ్య, అరజా పానకాలు, మా. శారదాంబగారలు డైరెక్టర్లుగా ఎన్నుకోబడిరి.

నర్సాపురం: ఉప్పూరు పంచాయతీకోర్టు శ్రీ తివారీ మాధవప్రసాద్‌గారు అధ్యక్షులుగా ఎన్నుకోబడిరి. ఎన్నికలు మహమ్మద్ అబ్దుల్ సాహెబ్‌గారి ఆధిపత్యమున జరిగినవి.

పోన్నేపల్లి: తాండవ ముదలియార్ గారికి రావుబహదూరు బిరుదు వచ్చిన సందర్భంలో సబ్‌కలెక్టర్ అధ్యక్షతను కొత్తపెద్దవంకోబరావుగారు తేనీటివిందు గావించిరి.

పొన్నూరు: నిడుబ్రోలులో బియ్యం రేషనింగు వచ్చేనెలనుంచి పెట్టుకురని, లెఖ్ఖలు తయారుచేయుచున్నట్లు తెలిసినది.

నెల్లూరుజిల్లా జమీన్ రైతుల రాయబారం

పరిచేడు, సెప్టెంబరు 19: నెల్లూరుజిల్లా జమీన్ రైతుసంఘ కార్యదర్శి రావిపాటి గుహానందయ్యగారు 16వ తేదీని కందుకూరు రెవిన్యూ డివిజన్‌లో ఆఫీసరుగారిని కలుసుకొని దర్శి డివిజన్ జమీన్ రైతుల తరఫున నారల కష్టాలనుగురించి మెమోరాండము సమర్పించారు.

సంస్కరణ వివాహము

భీమవరం, సెప్టెంబరు 17: తూర్పుగోదావరిజిల్లా రాజమహేంద్రవరం కాపురస్థులు శ్రీ బంపాటి బద్రిరాజుగారి కుమార్తె శ్రీ సుబ్బరాజుగారికిని, నర్సాపురం తాలూకా పోడూరుగ్రామ కాపురస్థులు అల్లూరి చిట్టిరాజుగారి చతుర్థపుత్రిక సత్యవతిమ్మకును వివాహము అత్యుత్సవైభవముగ భీమవరంలో శ్రీ వేగేశన పెదసుబ్బరాజుగారి గృహమున జరిగినది. స్వ. వి.

అయిలవరం: చేనేత వస్త్రవ్యాపారుల సమావేశము శ్రీమాచర్ల సుబ్రహ్మణ్యముగారి అధ్యక్షతక్రింద జరిగింది. ఈదినమువారిని కార్యకర్త సభ్యులుగా ఎన్నుకొనడమైనది

ప్రెసిడెంటు: శ్రీమాచర్ల సుబ్రహ్మణ్యంగారు, వైసుప్రెసిడెంటు: శ్రీ ఆకురాతి వంకటరత్నంగారు, కార్యదర్శి: శ్రీ చదలూరి వెంకటరావుగారు, కోశాధికారి: శ్రీ మాచర్ల కోటయ్య, కో. సుబ్రహ్మణ్యంగారు, సహాయకార్యదర్శి: శ్రీ పంచుమర్తి వీరాస్వామిగారు.

తూ. గో. జిల్లా నూలు రేషనింగ్ ఆరంభం

రాజమహేంద్రవరం, సెప్టెంబరు 16: తూర్పుగోదావరిజిల్లా నూలు పంపకపు కమిటీవారు 9 వ తేదీ లగాయితు 14 వ తేదీ వరకూ కాకినాడలో నిత్యమున్నూ సమావేశమయి జిల్లా నూలు రేషనింగు విధానానికి సంబంధించిన కార్యక్రమాన్ని పూర్తిచేశారు. ఈదివం 4 ఘంటలకు శ్రీ పులవర్తివారి కొట్టువద్ద నూలు రేషనింగు పథకప్రారంభోత్సవము జిల్లా సెక్రటరీయట్ కంట్రోలు ఆఫీసరుగారు అసిస్టెంటు కలెక్టరు శ్రీశైలంగారివల్ల జరుపబడిది రాష్ట్ర చేనేతసంఘ సహాయ కార్యదర్శి, జిల్లా సభ్యులు శ్రీ ఇనుమర్తి వీరభద్రరావుగారు, జిల్లాలో 2308 మగ్గాలు మాత్రమే వున్నవని అంచనాతో 1138 నూలు బేళ్లు మాత్రం జిల్లాకోటాగా నిర్ణయింపబడినవనియునూ, జిల్లాలో 20 వేల మగ్గము లున్నట్లు నేడు లెఖ్ఖలవల్ల తేలినవనియునూ 20 వేల మగ్గములకు నూలు సరిపోవునట్లుగా జిల్లా కోటాను వెంటనే 2002 బేళ్లకు వృద్ధి చేయుట ప్రధానమైన అవసరమనీ పేర్కొన్నారు. ప్రస్తుతము పారిశ్రామికులకు నిర్ణయింపబడిన సెలవారీ కోటాలు చాలా తక్కువగానున్నవనియునూ, వీటినికూడా సముచితముగా వృద్ధి చేయుట అవసరమనీ చెప్పారు.

ఏలూరు డివిజన్ బస్ ఎంప్లాయీస్ యూనియన్ స్థాపన

ఏలూరు, సెప్టెంబరు 20: బుధవారం రాత్రి ఏలూరు డివిజన్‌లోని మోటారు బస్సు కార్మికులు సుమారు 200 మంది కేసరపల్లివారి సత్రంలో బొల్లి భీమేశ్వరరావుగారి అధ్యక్షతను సమావేశమై, సమావేశమందు శ్రీయుతులు తోట నరసయ్య, కేసినేని వెంకయ్య, మెరుగుమళ్ళ వెంకటేశ్వరరావుగార్లు బస్సుకార్మికుల సంఘమొకదానిని నేర్పర్చుకొనవలసిన అవసరమునుగురించి యుపన్యసించిరి.

అనంతరము ఏలూరు డివిజన్ మోటారు ఎంప్లాయీస్ యూనియన్ అను సంఘమును స్థాపించుటకును, ఆ సంఘమునకు, శ్రీ దాసరి రామబ్రహ్మంగారి రక్షకులుగాను, కిలారపు రామానుజయ్యగారు పాధ్యక్షులుగను, శ్రీ వాకల సూర్యనంద్రరావుగారు ప్రధాన కార్యదర్శిగను, శ్రీ బరగడ సుబ్బారావుగారు సంయుక్త కార్యదర్శిగనూ, మరి ఐదుగురు సభ్యులుగను ఉండునట్లు తీర్మానించిరి.

(స్వ. వి.)

కస్తూరిబా స్మారకనిధి

కస్తూరిబానిధికై శ్రీయుతులు కల్లూరు సుబ్బారావు, ఎ.ఎం. లింగణ్ణ, కె.పున్నయ్యగార్లు హిందూపురము, తాలూకాలో విరాళములు ప్రోగుచేయుచున్నారు. హిందూపురము మాజీపురపాలకాధ్యక్షుడు, ముఖ్య జఫ్తీ వర్తకులగు శ్రీ ఎం. ఎస్. అశ్వత్థనారాయణగారి భార్య శ్రీమతి కమలమ్మగారు పైనిధికి రు. 1116 లు విరాళముగా నిచ్చిరి.

చిత్తూరుజిల్లా పుత్తూరు తాలూకాలో పైనిధికి 18 వ తేదీ వరకు 2,500 రూపాయల వసూలైనదనీ, 5,000 రూపాయలు త్వరలోనే వసూలగుననీ అచనా యని తెలుస్తున్నది.

దీని తాలూకా కస్తూరిబానిధిలో నుండి ప్రసూతి వైద్యశాలను తాలూకాలో నిర్మించుటకు శ్రీ బుర్రుసు సాంబమూర్తిగారు రంగీకరించిరనీ, చల్లపల్లి రాజాగారు వైద్యశాలకు భూమిని ఇత్తుమని చెప్పిరనీ, దాతలు ధారాళంగా నిధికి విరాళాలీయవలెననీ ఏలేశ్వరపు కృష్ణమూర్తిగారు ప్రకటిస్తున్నారు.

ప॥ గో॥ జర్నలిస్టులసభ

భీమవరం, సెప్టెంబరు 18: నిన్న మధ్యాహ్నము ప॥ గో॥ జిల్లా జర్నలిస్టుల సమావేశము భీమవరం టౌన్‌హాలులో శ్రీ మంగళంపల్లి చంద్రశేఖర్‌గారి అధ్యక్షతను జరిగినది. ఈ క్రింది కార్యనిర్వాహకవర్గ మేర్పడెను శ్రీ మంగళంపల్లి చంద్రశేఖర్‌గారు (ఏలూరు, అధ్యక్షులు) శ్రీ నంగూరి గుణ్ణేశ్వరరావుగారు (ఉపాధ్యక్షులు) శ్రీ బొమ్మిరెడ్డిపల్లి రామారావుగారు (కార్యదర్శి) శ్రీ అత్తిలి వెంకటేశ్వరయ్యగారు సహాయ కార్యదర్శి శ్రీ గోపరాజు వెంకటానందం, శ్రీ జి. ఆర్. వర్మ, శ్రీ పాలా వెంకన్న, శ్రీ ఉద్దరాజు రామరాజు, వైద్యమర్రి సూర్యప్రకాశరావు, శ్రీ జంధ్యాల లక్ష్మన్నగార్లు మెంబర్లుగాను యెన్నుకోబడినారు.

విలేఖరులకు ఫ్రీకాపీలు ఇవ్వవలసినదిగా పత్రికాయజమానులను కోరుతూ తీర్మానించబడెను. 'దేశబంధు' అను వారపత్రికకు పేపరుకోటా ఇప్పించవలసినదిగ ప్రభుత్వమును కోరుతూ తీర్మానించబడెను.

(స్వ. వి.)

చేబ్రోలు: స్థానిక శిద్ధరుత్పత్తిశాఖ సంఘపు వైఖరివలన తమకు గ్రిగ్ ఇచ్చుటలేదని సూచి చెనేతపనివారు చెప్పగా, సిలాటెక్స్ట్రయిల్ ఆఫీసర్ తగుచర్య తీసుకొందునని చెప్పెనని తెలుస్తున్నది.

రైల్వేపనివాళ్లగోడు

గుత్తి సభలో తీర్మానాలు

గుత్తి, సెప్టెంబరు 20: శ్రీ సి. వి. నాగాయణరావుగారి అధ్యక్షతను 16 వ తేదీన గుత్తి రైల్వేపనివారలు సభ కూడిరి. సభలో, రైల్వేస్టోర్సులో కార్మికుని నిత్యజీవితాని కుపకరించే ప్రతివస్తువును అందజేయాలని, 1942 తరువాత ఉద్యోగాలలోకి తీసుకున్నవారిని పెంపరికీఅనిగాక శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలనీ, జీతాల విషయంలో రిటైజుడు స్కేలు పద్ధతులు తీసివేయాలని, కనీసజీతం గ్రిగికి కమిటీవారు ఒప్పుకున్నప్రకారం ప్రతి కార్మికునికి 30-0-0 రూ. ఉండాలనీ, హెడ్ క్వార్టర్సువదలి లైనుమీద వెళ్లిన ప్రతి కార్మికునికి టి. ఎ. రోజుకు 1-0-0 రూ యివ్వాలని తీర్మానించారు

కర్నూల్ ఆహారస్థితి

కర్నూల్, సెప్టెంబరు 20: కర్నూల్ జిల్లా ఆహారపరిస్థితివిషయమై మా విలేఖరి కలెక్టరుగారిని సందర్శించి అడుగగా, వారు ఉత్పత్తివిషయమై తెలుపుచు గత సంవత్సరంమాదిరి యుండునని తెలుపుటకు వీలులేదనియూ, కొరకధాన్యము బయట ప్రదేశములనుండి రావలసియుండు నని ఇదిగాక రైతులు ఆహారపంటలను ఎక్కువగా వేయక వేరుశెనగకు యున్నటువంటి యెక్కువధరలకు ఆశపడి దానిని యెక్కువగా వేసియున్నారనియు, వీటియొక్క ధర తగ్గించినచో ఆహారధాన్యపు పంటలు యెక్కువగా వృద్ధికాగలదనిరి.

ప్రజలలో యెక్కువమంది గోధుమలు కావలెనని కోరుచున్నందువల్ల యిది లెప్పించబడుననియు, యిందువల్ల బియ్యము కొరతకు యిది సహాయపడగల దని ఆశించిరి. ఉత్తరహిందూస్థాన సంస్థానము కోటానుండి జొన్నలు, తాడేపల్లిగూడెంనుంచి బియ్యముకూడ వచ్చుచున్నందువల్ల రేషనింగు ప్రాంతములలో కూడ యిన్నిరోజులు ఆతురతకు చోటిచ్చినను ప్రస్తుతం సుస్థితికి రాగలదని ఆశించిరి. పట్టణములో కష్టాలకు ప్రజలు పడుచున్న కష్టములను, వర్తకులు చేయుచున్న అత్యాచారములను గురించి తెలుపగా కలెక్టరుగారు ప్రజలు యీవిషయమై తనదగ్గరకు వెళ్లి చెప్పకుండుట లేక వ్రాతమూలకముగా తెలుపకుండుట శోచనీయమనియు, యీవిషయమై తాను జాగ్రత్తగా పరిస్థితులను చూచుచున్నాననియు, తాముకూడ స్వయముగా వెళ్లి యీవిషయమై కనుగొనుచుంటి మనియు చెప్పిరి. (స్వ. వి.)

మదరాసు ధరలు

మదరాసు, సెప్టెంబరు 21:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సు కోప్రా గిడ్డంగుల) క్రొత్తరకం మెషిన్‌పప్పు డిఓ ఆప్సువెం 65-0-0. 65-8-0 వేరుసెనగ నూనె (ఇంగ్లీషు కాంటి 500 పౌను గలది) 1 కి దెక్కురకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ సేల్సుటాక్సుతో సహా 148-0-0 150-0-0 పెంకాయనూనె 38 పౌను గల డబ్బా 1 కి 18-8-9 కొబ్బరి కాయలు (సిలోనురకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండోరకం కొరతధరే 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషు కాంటి 500 పౌనుబరువుగలది 11 వ రకం 190-0-0

రత్నాలు: కాన్పూరు 47-5-6. 47-6-9: బంగారు, వెండి: నవరసు 1 కి (చిల్లరధర) 41-8-0 పెట్లాబంగారు తులం 63-8-0: పీసువెండి తులము 100 కి (తెచ) 121-8-0 తులం వెండి 1 కి 1-4-0.

సేల్స్‌టాక్సు, ప్రత్యేకం

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, సెప్టెంబరు 20:

న్యూయార్కు ప్రత్తి: అక్టోబరు 21-52/21.52 డిశెంబరు 21.37 / 21.40 జనవరి 21.33 / 21.33 మార్చి 21.20 / 21.23 మే 21.02 / 21.04 జూలై 20.74 / 20.74 మిడ్లింగ్ హాజరు 22.02

అక్టోబరు (గరిష్టధర)	21.59
(కనిష్టధర)	21.50

అక్టోబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల	21.53
నిన్న ..	21.49
నేటి ముగింపు వెల	21.52
నిన్న ..	21.55

రా జా స్నో

మొటిమలు లేకుండాచేసి ముఖలావణ్యము పెంపొందించును.
రాజాస్నో హెయిర్ ఆయిల్
పెరుగుకు వర్ధనము చేకూర్చును. పట్టువంటి మెత్తని కురులను పెంచును.

ప్రతి తల్లియును ఉడ్‌వర్డ్స్ గ్రైప్‌వాటరు యొక్క శ్రేష్ఠమైన గుణమునుఎరుగుదురు
అది బిడ్డలను కాపాడుచున్నది
WOODWARD'S GRIPE WATER
keeps baby well
"పాములో పోలాడు" గుప్పగలదే ఆపరైన పుట్టవర్ధు గ్రైప్‌వాటర్. కాలక్షేపము బిళ్ల కేటుం కొరకై తల్లులు దీనిని బాగా గమనించవలెను. ప్రసిద్ధమైన యీ టానికము సరిగా పనిచేయుచున్నది. మీ దీలను నడుగుడు.
I-WW108-111 TEL W. WOODWARD LTD. LONDON, ENGLAND.

వి ం కో లా
అరిగిపోయిన పొరలను బాగు పరచుటకు అద్భుతమైన చికిత్సగా నిరూపింపబడినది.
అది జీర్ణకోశమును ఉత్తేజపరచి, శరీరమునకు మంచి ఆకలిని కలుగజేయును.
SPW
STANDARD PHARMACEUTICAL WORKS LTD.
CALCUTTA
ST-13
మద్రాసుకు డిపో మేనేజరు: వి. పి. శివంగారు,
114, సైనియప్పనాయక్ వీధి, పి. టి. మదరాసు.

22-9-44 రాజా డైమండ్ ఇండస్ట్రీవారి
కామధేనుమార్కు వజ్రములు
TRADE MARK
PANGOON KAMADHENU MARK CHEMICAL DIAMONDS
REGISTERED
ప్రస్తుతకాలపు నవీననగలకు మిక్కిలి పొందికగలిగియున్నవి. మా ట్రేడ్‌మార్కు సీల్‌పాకెట్లను గమనించికొనుడు. ప్రతి షరాణిద్వ్యాపారులయొద్దను దొరకును.
Prompt attention to V. P. P. orders.
రాజా డైమండ్ ఇండస్ట్రీ,
పెద్దబజారు, :: తిరుచినాపల్లి.
పార్టనర్లు: { ఎం. రామస్వామి చెట్టియార్, ఆర్. సూరిరాజు, ఆర్. గోవిందరాజులునాయుడు, ఎన్. రామచంద్రన్ పిళ్లై.

ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్
పెట్టుబడు మదిలీపత్రము
1943 లో వ్యాపారము . . 54½ లక్షలు
అమలులోనున్న వ్యాపారము 2¼ కోట్లు
ఆస్తులు . . . . 55 లక్షలు
ఎక్స్‌పెన్స్ రేషియో (రెన్యూయల్) 12%
తక్కువ ప్రీమియములకు, సత్వరము క్లెయిములు చెల్లించుటకు, లాభదాయకమైన ఏర్పాట్లకు, శాంతిదేశము సంతంపటను ప్రసిద్ధిచెందిన భీమా కంపెనీ.
మద్రాసు బ్రాంచి:
ఆంధ్ర ఇన్సూరెన్సు బిల్డింగ్, తంబుచెట్టి స్ట్రీటు, మద్రాసు.
బ్రాంచీలు:
కర్నూలు, నాగపూర్, ఎస్సారుగుడు, అనంతపురం, బరంపురం.

పడవ మునిగింది

సరసాయపాలెం– చేబ్రోలు మధ్య

తెనాలి, సెప్టెంబరు 21: ముట్లూరు వద్ద సరసాయపాలెం – చేబ్రోలు మధ్య ముట్లూరులో ప్రయాణీకుల పడవ మునిగింది. గాలి విపరీతమైనందున ఈ ప్రమాదం జరిగింది. పడవలో 150 మంది వుండిరనీ, దాదాపు 50 మంది మరణించిరనీ నాకు తెలియవచ్చింది. స్వ. వి

తామసుడ్యాయి

కాకినాడ, సెప్టెంబరు 19: న్యూయార్కు గవర్నరును, అమెరికా అధ్యక్షపదవికి పోటీచేయుచున్న తామసుడ్యాయి గారు, పోటీచేయుచున్న స్థానాలు ప్రేయిసాలు మంగళవారం తిరుగబడియున్న గూర్చి ఆడిటోరియంలో డిగొనుటకే, ప్రమాదమున [illegible] కాని ఒంటి కుదుపు తప్ప యింకేమి అపాయం కలుగలేదు. వారు భార్యా సమేతంగా కాకినాడ కులో ఉపన్యసించుచు వచ్చుచు డి.

ఆంధ్ర మహిళా సభ
మదరాసు

1944 సెప్టెంబరు 23 మొదలు 27 వరకు దసరా ఉత్సవములు జరుగును. ఖద్దరు, కళలు, వృత్తిపనులు ప్రదర్శింపబడును. వ్యావసాయక, పరిశ్రమల శాఖల వారు ప్రదర్శనములుగూడ యేర్పాటుచేయబడినవి. స్త్రీలసభ, సంగీతము, నృత్యము, నాట్యము, వ్యాసరచనలయందు పోటీలు జరుపబడును. సాయంత్రములందు వినోదములు యేర్పాటుచేయబడును.

మైలాపూరు, మదరాసు. } జి. దుర్గాబాయి, జనరల్ కార్యదర్శి.

ఎమెరీ గుడ్డ రీము 1-కి రు. 75

ఎమెరీ పేపరు రీము 1-కి రు. 38

మెరుగుకాగితము రీము 1-కి రు. 28

వివరములకు:—

బాక్సు నెం. 4/45

c/o ఆంధ్రపత్రిక.

8-9-44 నుండి రేట్లు తగ్గించబడినవి.

మంచి కాంతి! శ్రేష్ఠమైన రకం!! చౌక రేట్లు!!!

ఇండియన్ "స్టార్లో" డైమండ్లు (కిజక్షత్రు)

	సైజు		రేట్లు
¼ అండ్ 1	సైజు	100 రాళ్ల	30 0 0
½ అండ్ ¾	..	100 ..	26 0 0
2½ అండ్ 3	..	100 ..	21 0 0
4 అండ్ 5	..	100 ..	18 0 0
6 అండ్ 7	..	100 ..	17 0 0
8-9 అండ్ 10	..	100 ..	16 0 0
11 to 20	..	100 ..	15 0 0

టోకు, చిల్లర వర్తకులకు, బంగారు నగల పనివారికిమంచి తరుణము.

ఒకసారి ఆర్డరుచేసి నమూనాలు తెరిపికొనుడు.

జాబులు యింగ్లీషులో వ్రాయవలెను:-ఎస్. జే. సుబ్రహ్మణ్యశెట్టి, జాయలర్, బిగ్ బజారు స్ట్రీటు, తిరుచునాపల్లి.

అధ్యక్ష మధుర్ బాబు

శక్తి ఔషధాలయ, ఢాకా.

హెడ్ఆఫీసు: ఢాకా (బెంగాల్) బ్రాంచీలు: ఇండియా, బర్మా అంతటను కలవు.

మద్రాసు బ్రాంచి: 157, బ్రాడ్వే, జి. టి.

1. చ్యవనప్రాశ: శరీరమునకు బలము చేకూర్చి, ఊపిరితిత్తులు, నరముల నిర్మాణమును చక్కపరచును. దగ్గు, ఉబ్బసము, క్షయ, మొదలైన సమస్తమగు ఊపిరితిత్తుల వ్యాధులను, వార్ధక్య చిహ్నములను పోగొట్టును. అరీదు శేరు రు. 10/- (64 తులాలు)

2. సిద్ధ మకరధ్వజ: మిక్కిలి శక్తివంతముగా పనిచేయు గొప్ప శాస్త్రీయ ఔషధము. సరియైన అనుపానముతో సేవించిన యెడల, నాడీ బలక్షయ వ్యాధులన్నిటిని, హెచ్చు శ్రమవల్లగాని, హెచ్చు రతివల్ల గాని యేర్పడిన బలహీనతను, పోగొట్టును. పుంస్త్వ హీనతను గుణమిచ్చుటలో దీనికి సాటిలేదు. అరీదు తులము రు. 32/-

3. వసంతకుసుమాకరరసము:

ఇంద్రియ-మూత్రసంబంధమైన సమస్తవ్యాధులకు రామబాణమువలె పనిచేయు అమోఘమైన శాస్త్రీయ చికిత్స. అతిమూత్రమును పోగొట్టును చక్కరను తగ్గించును. బలమును శక్తినిచేకూర్చి పుంస్త్వమును హెచ్చించును. అరీదు 7 మాత్రలు రు. 4-3-6.

ప్రాప్తయిటర్లు:—అధ్యక్ష, మధురమోహన్, లాల్ మోహన్, శ్రీఫణీంద్రమోహన్ ముఖోపాధ్యాయ, చక్రవర్తి.

SUNSHINE

సన్‌షైన్ గ్లాక్సో

బిడ్డలను బలిష్టముగ చేయును

ఇండియాలో డిస్ట్రిబ్యూటర్లు: హెచ్. జె. ఫాస్టర్ అండ్ కో., లిమిటెడ్.

బొంబాయి కలకత్తా మద్రాసు లాహోరు

సెంట్రల్ అసెంబ్లీ

విరామతీర్మానాల నోటీసు

ఫిలిప్సు లేఖ: బొంబాయి ప్రేలుళ్లు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19: బ్రిటిషు ఫిలిప్సు వ్రాసిన లేఖపై భారతప్రభుత్వం తీసుకున్న చర్య, బొంబాయి ప్రేలుళ్ల సందర్భంలోనూ, సెంట్రల్ అసెంబ్లీ వచ్చే సమావేశానికి విరామతీర్మానాలకు నోటీసుఇవ్వబడింది ఫిలిప్సుకేబిల్సు, కాంట్రోలేకేలూ, దత్తాగా రిచ్చిన విరామతీర్మానాలు విచారణసంఘంవారి నిర్ణయాలపై చర్చను లేవదియ్యటానికి జమ్నాదాస్ గారొకనోటీసు ఇచ్చారు బ్రిటిషువారికి కృతజ్ఞతారేఖంగా వున్నవార్తలకు అమెరికా నుంచి ఇండియాకు రానివ్వక పోవటానికీ, ఇండియాలో బ్రిటిషువారు కలుగజేస్తున్న వైఖరినిగూర్చి ఫిలిప్సువ్రాసినలేఖను ఇండియాన రాకుండా చూడవలసిందనీ సత్ కాంగారు రిచ్చిన కేబిల్సు గూర్చి దత్తాగారు చర్చింపగోరుతున్నారు. ఫిలిప్సు బ్రిటిషువారికి ఇష్టుడుగాడనీ, అతనిని ఇంటికి పిలిపించవలసిందని ఇచ్చిన రెండవ కేబిల్సు గూర్చి దత్తాగారు చర్చింపగోరుతున్నారు. ఇక బొంబాయి ప్రేలుళ్లలో అధికారులు తమ విధి సరిగా నిర్వర్తించక, అసమర్థతతోనూ, అలక్ష్యతోనూ చేతగానివాళ్లవలె వ్యవహరించినందువల్ల ఇంత అస్తినష్టం, ఇంత ప్రాణనష్టం జరిగిందని కమిషనువారు తెలిపినదా? వైజమ్నాదాస్ గారు విరామతీర్మానానికి నోటీసిచ్చారు. పూనావెళ్లే రైళ్లకు సుర్రపుపుడేలు వున్న రోజున పూనాబొంబాయిమధ్య రెస్టరంటు కాకు లేకుండా చేసిన జి. ఐ. పి. అధికారుల చర్యను నిరసిస్తూ జమ్నాదాస్ గారు నర్చచెయ్య పూనుకుంటున్నారు

స్వచ్ఛంద సేవాదళాలు:

నిర్బంధాల బిగింపు

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19: రాజకీయ సంస్థలూ, కులసంస్థలూ సైనికదుస్తులు ధరింపరాదనీ, బహిరంగంగా కవాతు ప్రదర్శనాలు జరపరాదనీ లోగడ ప్రభుత్వం నిబంధనలు తెచ్చింది. అవి కొంచెం దయతో అనలు జరుపుతూనబట్టి ఆ సంస్థలు చనువుతీసుకొని నెత్తి నెక్కుతున్నవనీ, ఇకముందు ఆనిబంధనల నిర్బంధాలను గురించి బిగించేందుకు ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారనీ తెలుస్తోంది.

ఆహారశాఖ కొక వ్యాపారసంస్థ

ఆహారశాఖవారు స్వతంత్రంగా క్రయవిక్రయసంస్థను పెట్టుకోవటానికి ఆలోచిస్తున్నారు. వ్యవసాయశాఖ గారి కిష్టరుచించ లేదట. అందువల్ల ఆహారశాఖవారే దీన్ని తమ ఆజ్ఞాయితీలో వుంచుకుంటారు ఆహారశాఖవారు ఢిల్లీ చీఫ్‌కమిషనర్‌కు సహాయకునిగా ఒక సీనియర్ ఆఫీసరును వేసినందువల్ల 88 వ దళమంది మేలురకం బియ్యాన్ని సంపాదించగలిగారు.

పునర్నిర్మాణక్రమం

గవర్నర్లతోనూ, సంస్థానాధీశులతోనూ కేంద్రప్రభుత్వం సంప్రదింపుల ఫలితంగా యుద్ధానంతర పునర్నిర్మాణ కార్యక్రమంలో ఒక నీరీతిన ప్రచురణచెయ్యటానికే ఈ భారం ప్రచురణశాఖవారు భరించటానికి ఒప్పుకున్నారని సర్ సుల్తాన్ అహ్మద్ గారన్నారు.

మదరాసుపునర్నిర్మాణసంఘం

పునర్నిర్మాణసంఘంలో వాణిజ్య సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వకపోవటం అన్యాయమనీ, దాన్ని సవరించి తగు న్యాయం జరిగేట్లు ప్రభుత్వంవారు చూడవలెననీ అర్థశాస్త్రవేత్తలకు గూడా సంఘంలో ప్రాతినిధ్యం ఇవ్వటం, మొదటి పక్షమనీ లేకపోతే వారిసలహాలను తీసుకోవటానికి ఆర్థికశాస్త్రవేత్తల సలహా సంఘాన్ని నియమించటం రెండవపక్షమనీ ఆంధ్ర వాణిజ్య సంఘంవారు మద్రాసు ప్రభుత్వం వారికి సూచించారు.

బియ్యం కొరత ప్రాంతాలకు అదనపు సరఫరా

రాంచీ, సెప్టెంబరు 19: బియ్యం కొరత పడ్డ ప్రాంతాలకు పంచుటకు సింధు ప్రభుత్వమువారు 15,000 టన్నుల బియ్యాన్ని రీజియనల్ ఆహార సంఘమువారికి అధీనపర్చినట్లు తెలిసింది ఈ 15,000 టన్నులలోను 5000 టన్నులు కొచ్చినకు, 5000 టన్నులు మద్రాసుకు, 1,000 టన్నులు పశ్చిమ భారతసంస్థానములకు విభాగింపబడెను. ఈగొత్త అదనపు సరఫరాతో కూడా చో, కొరతరాష్ట్రాలకు సింధు రాష్ట్రంనుంచి సరఫరా అగు ధాన్యం 200,000 టన్నులకు మించింది.

బొంబాయి సమావేశం ఫిలిం

గాంధీ-జిన్నాల సమావేశము అప్పుడు తీసిన ఫిలిం ఈనెల 22 వ తేదీన విడుదలచేయడానికి ఏర్పాట్లు జరుగుచున్నాయి. బొంబాయి ఫిలిం సెన్సార్‌బోర్డువారు సెన్సారుచేయడం కూడా పూర్తి అయినదట. ఫిలిం 125 అడుగులుంది. ప్రదర్శనకాలం ఒకటిన్నర నిమిషం.

గాంధీ - జిన్నా సంప్రతింపులు

రామస్వామి మొదల్యారు గారి శుభాశంసనలు

కలకత్తా, సెప్టెంబరు 18: "మలబారు కొండల మంత్రాంగాలు ఫలించవచ్చునని మన మాశించవచ్చు. కాని, వివిధసాంఘిక వర్గాలవారి ప్రయత్నాల సాఫల్యానికి ఇల్లిదిగో ఇక్కడ ఒక ప్రత్యక్ష దృష్టాంతమే చూస్తున్నాము" అటూ భారత ప్రభుత్వంవారి సరఫరా సభ్యుడైన సర్ ఎ. రామస్వామి మొదలియారుగారు నేటి మధ్యాహ్నం కలకత్తా సమీపంలో సేమనల్ రోలింగుమిల్లును ప్రారంభిస్తూ చెప్పారు. ఈ యుద్ధసమయంలో దేశం గడించిన అభివృద్ధి-ముఖ్యంగా పారిశ్రామికాభివృద్ధి చాలా సంతోషింపదగిన విషయమనీ, చాలా తృప్తికరంగా వున్నదనీ మొదలియారుగారు చెప్పారు కొంతమట్టుకు అది యుద్ధాత్పూర్వపు భావాలను మించిపోయింది.

యుద్ధానంతరకాలంలో దేశాన్ని పారిశ్రామికంగా చేసే ప్రయత్నాలయొక్క విజయం ప్రజలలో ప్రజలయొక్క సమష్టి సహకార ప్రయత్నాల పైనే ఎక్కువగా ఆధారపడి వుంటుందని సరఫరా సభ్యులు చక్కగా చెప్పారు. ఈ యుద్ధం తన సమస్యలు తాను సరిగొత్తగా కొన్ని తెచ్చిపెట్టింది. కొత్తకొత్త సమస్యలు వచ్చిపడ్డవి దీనితో ఇదివరలో అనుకొన్న పథకాలన్నీ ఎందుకూ కొరగాకుండా మూలకు పెట్టివేయవలసివచ్చింది. అయితే, ఒకవంక ఒక పథకాలపెట్టు మూలకు త్రోసిపెట్టవలసివచ్చినా ఇంకొకవంక మరొక పథకాలపెట్టు రంగంలోకి దిగబడి అమలుకు ఎదురు చూస్తున్నందుకు తాను మిక్కిలి సంతోషిస్తున్నట్లు కూడా ఆయన తెలిపారు. భారతీయ ప్రజలలోని యావద్వర్గాలవారి సౌహార్దంతోనూ దేశం తప్పకుండా పారిశ్రామికం చేయవచ్చునని తన విశ్వాసమయినట్లు కూడా ఆయన చెప్పారు.

మొదలియారుగారు నేటిరాత్రి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

శాంతికై నూతన అంతర్జాతీయ సంస్థ

అధినివేశ కార్మికనాయకుల ఆమోదము

లండన్, సెప్టెంబరు 19: రుగ్రక్రమణలు జరగకుండ చేయుటకు, ప్రపంచములో నిజమైన శాంతిని స్థాపించుటకును ఒక క్రొత్త అంతర్జాతీయసంస్థ యుండవలెనను సూచనను ఏకగ్రీవముగా నామోదించుచు యిప్పుడు లండనులో సమావేశములు జరపుచున్న అధినివేశ కార్మిక నాయకుల సభవారు ఒక ప్రకటన గావించిరి సాంఘిక, ఆర్థిక భద్రతలకు సంబంధించిన విషయములలో అత్యుత్తమమైన ప్రమాణముల నేర్పరుచు బాధ్యతను వివిధ ప్రభుత్వముల వారు అంగీకరింపవలెనని ప్రకటన కోరుచున్నది. ఇట్టి ప్రపంచవిధానములో బ్రిటిష్ కామన్ వెల్త్‌గాను, కామన్ వెల్త్‌నందలి స్వతంత్రదేశములకును వుండు స్థానమునుగూర్చి గూడ విచారణ జరిగినది. ఇట్టివిధానమును నెలకొల్పుటలో బ్రిటిష్ కామన్ వెల్తు ముఖ్యపాత్రధారిగా నుండవలసివచ్చునని నొక్కివక్కాణించిరి. ఇట్టివిధానములో చురుకుగాను హృదయపూర్వకముగాను పాల్గొనుటల్లను, ఈ ప్రపంచసంస్థ బాగుగా పనిచేయుటకు గాను తమ నైతికప్రతిష్ఠను, రాజకీయాధికారమును సంపూర్ణముగా ఉపయోగించుటవల్లను బ్రిటిష్ కామన్ వెల్తుకు భద్రత యుండునని గూడ సభవారు నొక్కివక్కాణించిరి.

టిడ్డింరోడ్డులో శత్రుపలాయనం

క్యాండి, సెప్టెంబరు 20: టిడ్డింరోడ్డులో 5 వ భారతీయ డివిజను, టానోజాంగ్ పాలిమేరలు చేరినది మణిపూర్ నదిని గాటేసేనపై యీస్థలంనుండియే జపానువారు ఫిరంగులు కాలుస్తున్నారు. టిడ్డిం సమీపములో మిత్రసేనల బాటకు ఫిరంగుల బాధ తప్పించుకోటానికి శత్రువు టాంకులతో యుద్ధం చేస్తున్నాడు. ఇతరరంగాలలో విశేష వార్తలేమీలేవు.

టిడ్డింరస్తాలో జపానువారు క్రమక్రమంగా తిని ఉపసంహరించుటకు బదులు చిందరవందరగా పలాయనమగుచున్నారని ఆసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి అలెక్ హంఫ్రెస్ గారు దెలుపుచున్నారు. ఇలా పలాయనమగుచూ శత్రువు టిడ్డింరోడ్డులో దాదాపు వందమైళ్లు ప్రదేశమును తొందరగా ఖాళీచేసెను. అ. ప్రె.

ఫిన్లాండు తెగతెంపులు

స్టాక్‌హాం, సెప్టెంబరు 20: ఫిన్నిష ప్రభుత్వము హంగరీ, రొటేనియా, స్లొవేకియాలతో రాజకీయ, స్నేహసంబంధ బాంధవ్యాలను తెగతెంపులు చేసుకున్నట్లు స్వీడన్ వార్తాసంఘపు హెల్‌సింకి విలేఖరి వ్రాస్తున్నాడు.

స్త్రీల సూక్ష్మరోగ వ్యాధిని తెల్లబట్ట, నడుమునొప్పి, ఋతుసంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి

విజయ సింధూరము

మంచి బలమును కలుగజేయును

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసి, ఏలూరు.

దోమతెరలు

శ్రేష్ఠమైన రెల్లని అల్లిక దోమతెరలు. నాలుగు మూలలలో బాగా దూయబడినవి. చాలకాలము వస్తుంది.

పొడవు.	వెడల్పు.	ఎత్తు.	ధర.	మేలురకం.
6'	3½'	3½'	రు 4-8	రు 5-8
6'	4'	4'	రు 5-4	రు 6 8
6½'	4½'	4½'	రు 5-12	రు 7-4
7'	5'	5'	రు 6-8	రు 8-4
7½'	6'	6'	రు 7-12	రు 9-8

పార్సిలింగు పోస్టేజి రు. 1-4. ఏ సూడు దోమతెర లైన ఒకేసారి తీసికొన్నట్లో పోస్టేజి ఉచితము.

GREAT NATIONAL STORE, (P. S.)
1/1-A, Raj Narain Biswas Lane, Calcutta.

అంటు వ్యాధులకు

కలరా నిరోధకి రు. 1/-

కలరా నివారిణి రు. 1/-

మశూచి నిరోధకి రు. 1/-

మశూచి నివారిణి రు. 1/-

హెూమెూపతి మెడికల్‌హాల్,

కింతాడకోటపాడు, పోస్టు, చోడవరం. S. O విశాఖపట్నం జిల్లా





ఏజంట్లు:
(మద్రాసుప్రెసిడెన్సీ, పరిసర సంస్థానములకు)

మెసర్సు ప్యారి అండ్ కంపెనీ, లిమిటెడ్, మదరాసు.

కావలెను

విమానదళము డైరెక్టరేట్ జనరల్ యొక్క సివిల్ రిపేర్ ఆర్గనైజేషనులో విమానములు, యింజనుల మరమ్మతు, ఓవర్‌హాలు పనులయందు ప్రత్యేకముగా ట్రేయినింగు పొందుటకు టెక్నిషియనులు అర్హులుగా కావలసియున్నారు.

విమానదళము, డైరెక్టరేట్ జనరల్ యొక్క ప్రత్యేక ట్రేయినింగు సెంటరులందు, ట్రేయినింగును, ఫిట్టర్, యెలెక్ట్రిషియను, టిన్, కాపర్‌స్మిత్, టర్నరు, మెషినిస్టు పనులయందు యెప్సు-లేబర్ డిపార్టుమెంటు 8 వ గ్రేడు టెక్నిషియనులు తీసికొనబడుదురు.

లేబర్ డిపార్టుమెంటు 8 వ గ్రేడు ట్రేయినీలకు సమానమైన స్టాండర్డుకు వచ్చి, యింజనీరింగ్ వర్కుషాపులో 2 సంవత్సరముల స్వానుభవమున్న మెకానిక్కులు గూడ సెలెక్షనుకు, మిగతా ట్రేయినింగుకు అర్హులగుదురు.

ట్రేయినింగుకాలములో స్టయిఫెండు రు 40/- మొదలు రు 45/- వరకు యివ్వబడును. ప్రత్యేకవసతి అలవెన్సు, లేక దానికిబదులు ట్రావెలింగు అలవెన్సు బొంబాయిలోను, పూనాలోను నెలకు రు 7-8 0 ల వంతున యివ్వబడును. డైరెక్టరేట్-జనరల్ ఎయిర్ క్రాఫ్టు స్పెషల్ ట్రేయినింగు సెంటర్లలో ట్రేయినింగుకాల పరిమితి రెండు మొదలు మూడు నెలలవరకు వుండును.

నిర్ణయించిన పరీక్ష ప్యాసయినతరువాత, ఎయిర్ క్రాఫ్టు, డైరెక్టరేట్ జనరల్ యొక్క సివిల్ రిపేర్ ఆర్గనైజేషనుక్రింద ఒక రిపేరు యూనిటులోగాని, ఫ్యాక్టరీకిగాని టెక్నిషియనులు పంపబడుదురు. జీతము రోజుకు రు 2-8 మొదలు రు 3/- వరకున్ను మామూలు హెచ్చుధరల అలవెన్సున్ను యివ్వబడును.

యూనిటులోగాని ఫ్యాక్టరీలోగాని మరికొంత స్వానుభవము సంపాదించిన తరువాత, వీరి శక్తిసామర్థ్యములనుబట్టి రోజుకు రు 3/- మొదలు రు 5/-ల వరకు యెస్కువ గ్రేడు జీతమునకు అర్హులగుదురు.

వెంటనే దిగువ అడ్రసుకు దరఖాస్తులు పంపుడు.

చైర్మన్,
నేషనల్ సర్వీస్ లేబర్ ట్రిబ్యూనల్,
"సుందర్ మహల్" కెత్రెడ్రల్ పోస్టు, మదరాసు.

అవును! అది నిజముగా జరిగినది

పెద్ద అలజడిపుట్టించి ప్రపంచమును ఆశ్చర్యపరచిన ఒక సంఘటన.

స్వార్థరహితు గు భారతదేశపు ఋషిపుంగవులు క్రీకారణ్యాంతరములను, పర్వతగుహాభ్యంతరములను ఏకాంతముగా చేసిన పరిశోధనల అద్భుతఫలితాలు ఆధునికవైద్యశాస్త్రమును తరచు ఆశ్చర్యపరచినవి. ఇంతవరకు కుదురజాలదని తెల్పబడిన రోగలు ఒక్కమూలికతోగాని, కొద్దిమూలికల కలయికతోగాని పూర్తిగా కుదర్చబడినవి.

రమారమి ఇరువది సంవత్సరముల క్రింద నొక మిక్కిలి ముసుకుపోల్లవాడు తన బడుగు దేహముతోనే కల్లతి కొండలలో నివసించుండిన సుప్రసిద్ధ యోగియగు మహాత్మా రత్నగిరిని సేవించుచుండెను. ఆ గొల్లవాని కుమారుడు వయసుసు జాలిగొనియు, ఉడుతాభక్తి నాతడొనర్చు పరిచర్యలకు సంతసించియు రత్నగిరి యోగి యాతని కొక ఔషధము కొన్ని మోతాదులిచ్చెను. విద్యా, పరిజ్ఞానము లేకయని యా నిర్గిరిగొల్లడు అన్ని మోతాదులను ఒక మారే మ్రింగెను. ఇందుకు ఫలితముగ కృంగి కృశించిన యాతని నరములకు ఆశ్చర్యకరముగా ఆ మందు ఎట్టి పటుత్వమిచ్చెనన ఆ ముసలివయసున నాతనికి ఒకటి వెంబడి ఒకటిగ మూడు పెండ్లిండ్లు చేసికొని ఆరోగ్యవంతులగు బిడ్డలను కనెను.

ఈ వార్త చెరువున, దూరమునను ఉన్న ప్రతివారి చెవులలోను పడెను. అంతట ఘనతవహించిన భరత్‌పూర్ నవాబుగారి మామగారు హాజీ హాయత్ మహమ్మద్ ఖాన్ గారుకూడా ఇది ఎరిగి తరుపరి మహాత్మా రత్నగిరివద్దనుంచి ఈ ఔషధముచేయు విధానము కూడ సంపాదింపగలిగిరి. వీరివద్దనుంచి ఈ విధానము లాహోరులోనుండు పండిత అకూర్‌దత్తు శర్మగారి చేతులలోకి వచ్చెను. వీరు దీనిని ఇంకను రెండు ఇతర ఔషధ విధానములతోబాటు ప్రచురించి దీనికన్న నమ్మదగినదియు, శక్తివంతమైనదియు తిరుగు లేనిదియునగు ఔషధ మింకొకటి తేగలిగినవారి కెవరికైనను రు 1,000/- ల బహుమాన మివ్వబడునని కూడ ప్రకటించిరి గత ఇరువది సంవత్సరములనుండియు ఈ బహుమానము పొంద నెవ్వరును యత్నించియుండలేదు. ఇంతకన్న బలవర్ధకౌషధము వేరు లేదనుట కిదియే స్పష్టమగు ప్రత్యక్షనిదర్శనము. మేమేగాక పేరొందిన ఇతరవైద్యులు, హకీములుకూడ దీనిని ఆశలు ఒదులుకొనిన రోగులనేకులకు వాడి ఇది అద్భుతముగా పని చేయుచున్నట్లు తెలిసికొనియున్నారు.

రోగపీడిత మానవులకు బాధానివారణార్థ మీ ఔషధవిధానము నీ క్రింద తెలియజేయ సంకల్పించుచున్నాము:—శుద్ధమైన ఇసుపరజను 20 తులములు, శుద్ధ స్వేతసారాల్ 1 తులం, శుద్ధకర్పూరం 1½ మాసములు ఘృతకుమారిలో నూరి వచ్చినదానిని ఒక మట్టిపాండలో పెట్టి గట్టిగా మూతవేసి 5 శేర్లు ఆవుపేడ పిడకలతో కాచవలెను. రెండవ నూరు శుద్ధ హార్‌తాల్ పర్కి 1 తులం, శుద్ధ కర్పూరం 1½ మాసములు కలిపి ఆ వచ్చిన దానిని తిరిగి పైన తెల్పినట్లుగా చేయవలెను. మూడవమారు శుద్ధ గంధక ఆమ్లసారము 1 తులం కలిపి చేయవలెను. ఇదేవిధముగ నాల్గవమారు శుద్ధరస 1 తులం, శుద్ధకర్పూరం 1½ మాసములు కలిపి పైన తెల్పినవిధముగా చేయవలెను. ఈవిధముగ 16 మార్లు చేయవలెను. చివరకు వచ్చునది ఒక పెనములో వేసి, అంతకు సమానమైన మొత్తము ఇంద్రవర్ణుచేర్చి అడిఅంతయూ కాలిపోవువరకు పెనమును కాల్చవలెను. బూడిదను ఈ విధముగ అద్భుతమగు ఈ బలవర్ధకౌషధము తయారగును

ప్రతిదినము ఉదయము, సాయంత్రము కూడ ఈ ఔషధము 4 వట్లగింజల యెత్తు మోతాదుతోగాని, పన్నుతోగాని, పంచదారచేర్చిన పాలతోగాని సేవించవలెను.

మూత్రాలోనుండు బాధు హరిదాస్ గారుతాము వ్రాసిన చికిత్సాచంద్రోదయ మను గ్రంథమున నీ విధానమును తెల్పుచు వారము దినములు సేవించిన ఒకరోగి 4 పొట్లు బరువు పెరిగెననియు ఇంకొకడు దేహమునకు సులాలి వన్నె సంపాదించెననియు తెల్పియున్నారు. భోపాల్ నాప్రభుత్వపు వైద్యరాజ బి. బాలకృష్ణశర్మగారు, 300 మంది రోగులకు వాడి అద్భుతగుణములు కనుగొనిరి ఆయుర్వేదాచార్య శ్రీ బోలేలాల్ జైన్‌గారు రత్నాకర్ పత్రికాసంపాదకులు పూర్తిగ గుణమిచ్చుటలో ఈ ఔషధమునకు సాటిగ దీంకొకటి లేదని వ్రాయుచున్నారు..... ముజఫర్‌నగర్‌లోని గురుకుల్ మేనేజరు సిద్ధాంతశాస్త్రిగారు రిట్టు వ్రాయుచున్నారు. "నేను అపూర్వ 'కాయపాలత్' ను ఉపయోగించుచున్నాను. అది దానిని గురించి తెల్పినంత గుణయుక్తమైనదిగా నేను తెలిసికొనినాను. దాని ఉపయోగమువలన నాకు కొంచెం మేలు చేకూరినది" ఆగ్రాపట్టణమందలి కల్యాణ్ ఔషధాలయపు ఖామందరు ఆయుర్వేదశాస్త్రి శ్రీ చిరంజిలాల్ జైన్‌గారు తాము నరముల బలహీనతతోను, అపరిశుద్ధరక్తముతోను, రక్తహీనతతోను, మూలశంకతోను, ఇంకను కష్టతరమగు జబ్బులచే బాధపడుచుండిన దాదాపు 225 మందికి ఈ అపూర్వ కాయపాలత్ నిచ్చి రోగవిముక్తులను చేసెనని తెల్పుచున్నారు.

మా అనుభవ మేమన, ఒక వారముదినము లుపయోగించుటచే దేహమున కీ ఔషధము చాలవరకు పరిశుద్ధరక్తము నిచ్చును, మూడు వారములలో ముఖము యౌవనతేజస్సుతో పరిపూర్ణారోగ్యమున ప్రకాశించును. 40 దినములు పూర్తిగా సేవించిన నరముల దౌర్బల్యము, అతిమూత్రము, హృద్రోగమును, లివరు, ప్లీహ, మెదడు మనుష్యులదేహమున ఇంకనుగల అన్ని ముఖ్యావయవములు తప్పుగాను, బలహీనముగను పనిచేయుటయు మొదలగు మానవుని దేహసంబంధమగు బాధలన్నియు నశించును. స్త్రీలకుగల ప్రత్యేకవ్యాధులకు ఇది పాడిచూచిన ఔషధము. ఎంతోమంది దీనిని సేవించి మంచిబిడ్డలను కనిరి ఇది అన్ని ఋతువులలోను ఎట్టి వాతావరణప్రదేశములైనను ఒకేవిధముగ గుణమిచ్చును.

ఈ ఔషధమును మీరే మీరే తయారు చేసుకొనని పక్షమున మాకు ఆర్డరుచేయ నాహ్వానించుచున్నాము:—

80 మోతాదులు (40 దినములకు) రు. 6-14-0 లు (పోస్టేజి కలుపుకుని).

(ట్రేడు వివరములకైనను దయచేసి రిప్లయి కార్డు వ్రాయుడు).

రూప్ విలాస్ కంపెనీ
(రసాయనశాల) దరియట్టి, కాన్పూరు.

Edited, Printed & Published by S.Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St., Madras